RNI TELTEL/2024/89620


# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 37, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 09 - మే - 2026 , వెల రూ.5/-










# శ్రీవారి ఆలయం..

# పేదల తిరుపతిగా అభివృద్ధి..

## వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొడంగల్‌లో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలి

రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నా




వికారాబాద్: కొడంగల్ శ్రీవారి ఆలయాన్ని పేదల తిరుపతిగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లో పర్యటించిన సీఎం వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో ఈ ప్రాంత పిల్లలు ఇతర ప్రాంతాలకు చదువుకోసం వెళ్లేవారని ఇప్పుడు మాత్రం ఇతర ప్రాంతాల నుంచి చదువుకోసం ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. కొడంగల్‌లో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని సీఎం తెలిపారు. కొడంగల్ బిడ్డ తెలంగాణకు సీఎంగా ఉన్నారని తెలిపారు. వికారాబాద్- కృష్ణా రైల్వే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. పక్కనే కృష్ణానది ప్రవహిస్తున్నా గతంలో తాగు, సాగునీరుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు. కొడంగల్ నారాయణ పేట భూసేకరణ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని త్వరలోనే కృష్ణా జలాలు కొడంగల్‌ని ముద్దాడాలన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. దేశంలో ఉండే గొప్పగొప్ప పరిశ్రమలు రెండేళ్లలో కొడంగల్‌కు వచ్చాయన్నారు. ఈ ప్రాంత నాయకులు రాజకీయాలు పక్కనబెట్టి ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా కోరారు.



## ఇష్టమెచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం.. బండి సంజయ్

- ఎమ్మెల్యేల కార్యాలయంపై దాడి చేయడాన్ని సమర్థించడం లేదని అయితే దాడుల కల్చర్ మాత్రం బీఆర్ఎస్ పార్టీదే
- కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ బంద్ నిర్వహించనుంది
- బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు
- హుజురాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్యాంపు ఆఫీసుపై దాడికి బీజేపీ శ్రేణులు

## పుతిన్ హత్యకు కుట్ర.. ఎక్కువ కాలం బంకర్లోనే గడుపుతున్న రష్యా అధినేత



పుతిన్ భద్రత మరింత కట్టుదిట్టం

బహిరంగ పర్యటనలను పూర్తిగా తగ్గించుకున్న పుతిన్

పుతిన్ ఉండే ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలపై నిషేధం



## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

రేపు హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ

బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు

నేడు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు

డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం

ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

- ఏపీ ఈసెట్ 2026 ఫలితాలు విడుదల
- మొత్తం 91.72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాలను 'ఎక్స్' వేదికగా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్
- అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ర్యాంకు కార్డుల వెల్లడి
- బీటెక్ సెకండియర్‌లోకి లేటరల్ ఎంట్రీ కోసం ఈ పరీక్ష


# పాలనలో టెక్నాలజీ, మానవీయత రెండూ ముఖ్యం

## ప్రతీ శుక్రవారం నియోజకవర్గాల్లో 'ఫీల్డ్ గ్రీవెన్స్ డే' నిర్వహణ

- ★ పాలనలో ఆ రెండు చాలా ముఖ్యం: కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు
- ★ 7వ జిల్లా కలెక్టర్ల సమావేశం
- ★ ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం
- ★ అర్జీల పరిష్కారంలో ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తెచ్చుకోవాలని సూచన
- ★ 90 రోజుల్లో అన్ని శాఖల కేపీఐలతో డ్యాష్ బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు



అమరావతి: "పాలనలో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో, అదే సమయంలో మానవీయ కోణంతో ఆలోచించి ప్రజలకు సేవలు అందించడం కూడా అంతే ముఖ్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం సాంకేతికతపైనే ఆధారపడి యాంత్రికంగా కాకుండా, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారి పట్ల కరుణతో స్పందించాలని మిగతా.. 2లో



## మూసీ ప్రాజెక్టు.. తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు

- తొలిదశలో చేపట్టే పనులకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)తో చర్చలు ముగిశాయి
- నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశం
- నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచన

## ఇది కోవిడ్, ఇన్ఫ్లుయెంజా వంటిది కాదు... ఇది వేరే!



హంటా వైరస్ పై డబ్ల్యూహెచ్ఓ

ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న హంటా వైరస్

దీని వ్యాప్తి కరోనా వైరస్ కు పూర్తిగా భిన్నమన్న డాక్టర్ మరియా కెర్ఖోవ్

సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తుల మధ్యే వ్యాపిస్తుందని వెల్లడి

# బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..

## కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రమాణస్వీకారం

పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోల్‌కతాలో అధికారికంగా ప్రకటించారు

భవానీపూర్‌లో మమతా బెనర్జీపై గెలిచిన సువేందుకే సీఎం పీఠం

ప్రధాని మోదీ హాజరుకానున్నట్లు సమాచారం



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన మిగతా.. 2లో

# మనం విజయానికి చాలా దగ్గర్లోనే ఉన్నాం..

12వ తరగతి విద్యార్థులకు విజయ్ సందేశం

12వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల

ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన విజయ్

ఫెయిలైన వారికి ధైర్యం చెబుతూ ప్రకటన విడుదల

కుంగిపోకుండా, మళ్లీ ప్రయత్నించాలని సూచన

తమిళనాడు: తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ 12వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఫెయిలైన వారికి ధైర్యం చెబుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టుదలతో శ్రమించి విజయాన్ని అందుకున్న తన ప్రియమైన తమ్ముళ్లు, చెల్లెళ్లకు హృదయపూర్వక అభినందనలు అని విజయ్ పేర్కొన్నారు. "ఈ విజయం మీ కఠోర శ్రమకు మిగతా.. 2లో



# అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్.. మమత ముందున్న మార్గం ఏంటి?..

## రాజ్యాంగం ఏం చెబుతోంది?

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి

సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించిన మమతా బెనర్జీ

అసెంబ్లీ రద్దయితే సీఎం పదవిలో కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమన్న నిపుణులు

ఆపద్ధర్మ సీఎంగానైనా కొనసాగడం గవర్నర్ విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది

ఎన్నికల ఫలితాలపై అభ్యంతరాలుంటే హైకోర్టులో పిటిషన్ వేయడమే మార్గం



అమరావతి: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు మమతా బెనర్జీ మిగతా.. 2లో

## ఇండియా కూటమికి గుడ్ బై చెప్పిన డీఎంకే..



### ముగిసిన దశాబ్దాల బంధం

లోక్‌సభ స్పీకర్ డీఎంకే ఎంపీ కనిమొళి లేఖ

కాంగ్రెస్ ఎంపీలతో కాకుండా విడిగా సీట్లు కేటాయించాలని విన్నపం

కాంగ్రెస్ తో పొత్తు ముగిసిందని వెల్లడి

## పుతిన్ హత్యకు కుట్ర.. ఎక్కువ కాలం
## బంకర్లోనే గడుపుతున్న రష్యా అధినేత

రష్యా : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై హత్యాయత్నం జరిగినట్టు వస్తున్న వార్తలు అంతర్జాతీయ స్థాయిలో పెను సంచలనం రేపుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్న ఈ తరుణంలో, పుతిన్ తన భద్రతను అత్యంత కట్టుదిట్టం చేసుకోవడం గమనార్హం. ఈ ప్రపంచంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన నేతలలో పుతిన్ ఒకరు. రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ (ఎఫ్ఎస్ఓ) ఆయనను 24 గంటలూ ఒక కవచంలా కాపాడుతుంది. మాస్కో అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ ప్రైవేట్ నివాసం వద్ద పుతిన్ పై హత్యాయత్నం జరిగింది. అయితే భద్రతా కారణాల రీత్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదు. హత్యాయత్నం నేపథ్యంలో, పుతిన్ భద్రతను భారీగా పెంచారు. ఈ కుట్ర నేపథ్యంలో పుతిన్ తన బహిరంగ పర్యటనలను పూర్తిగా తగ్గించుకున్నారు. యుద్ధ పర్యవేక్షణ కోసం ఆయన ఎక్కువ సమయం అత్యాధునిక సౌకర్యాలున్న భూగర్భ బంకర్లలోనే గడుపుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. పుతిన్ ఉండే ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలపై పూర్తి నిషేధం విధించారు. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు నుంచి తప్పించుకోవడానికి మాస్కో నది వెంబడి భారీగా భద్రతా బలగాలను మోహరించారు. రష్యా వర్గాలు ఉక్రెయిన్‌పై ఆరోపణలు చేస్తున్నప్పటికీ, అటు అమెరికా, ఇటు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సంస్థలు ఈ వార్తలను తోసిపుచ్చాయి. పుతిన్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం వల్ల కలిగే అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇలాంటి కుట్రలకు తాము పాల్పడలేదని వారు వాదిస్తున్నారు. గతంలో కూడా పుతిన్‌పై కనీసం ఐదు నుంచి ఆరు సార్లు హత్యాయత్నాలు జరిగినట్లు చరిత్ర చెబుతోంది.

## ఏపీ ఈసెట్ ఫలితాలను
## విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది. ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ cets.apsche.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## ఇష్టమెచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం..

కరీంనగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంపై బీజేపీ నేతల దాడి నేపథ్యంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేల కార్యాలయంపై దాడి చేయడాన్ని సమర్థించడం లేదని అయితే దాడుల కల్చర్ మాత్రం బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. మితిమీరిన అహంకారంతో వ్యవహరించొద్దనే ఇష్టారీతిన మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అయితే కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ బంద్ నిర్వహించనుంది. దీనికి బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కాగా అంతకు ముందు హుజురాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్యాంపు ఆఫీసుపై దాడికి బీజేపీ శ్రేణులు యత్నించాయి. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు బీజేపీ కార్యకర్తలను చెదరగొట్టారు. దానితో పాటు హైదరాబాద్‌లోని కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. ఆ దాడిలో ఆయన సురక్షితంగా బయటపడగా వాహనం అద్దాలు మాత్రం ధ్వంసం అయ్యాయి. మరోవైపు.. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పైనా బీజేపీ శ్రేణులు దాడి చేశాయి. పాడి కౌశిక్‌రెడ్డి అక్కడ ఉన్నాడనే సమాచారంతో విధ్వంసం సృష్టించాయి. ఈ పరిణామంతో అక్కడి సిబ్బంది భయంతో పరుగులు తీశారు.

కరీంనగర్‌లో పరిస్థితులపై తాజాగా తాజాగా కౌశిక్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు. శాంతి భద్రతల విషయంలో సీపీ గౌష్ ఆలంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అదే సమయంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పైనా తీవ్ర పదజాలం ఉపయోగించారు. దీంతో బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడికి యత్నించాయి.

## ఇది కోవిడ్, ఇన్‌ఫ్లుయెంజా వంటిది కాదు... ఇది వేరే!

ఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న హంటా వైరస్ వ్యాప్తిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక స్పష్టతనిచ్చింది. ముఖ్యంగా ఇది కోవిడ్-19 తరహాలో మళ్లీ లాక్‌డౌన్‌లకు దారితీస్తుందా? మాస్కులు ధరించాలా? అనే సందేహాలకు నిపుణులు సమాధానమిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఎపిడెమిక్ అండ్ పాండమిక్ మేనేజ్మెంట్ డైరెక్టర్ డాక్టర్ మరియా వాన్ కెర్ఖోవ్ స్పందిస్తూ, హంటా వైరస్ కోవిడ్ లేదా ఇన్‌ఫ్లుయెంజా వంటిది కాదని, దీని వ్యాప్తి విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఒక క్రూయిజ్ షిప్‌లో కనిపిస్తున్న ఈ వైరస్ క్లస్టర్, కేవలం పరిమిత పరిధిలో, సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తుల మధ్య మాత్రమే వ్యాపిస్తోందని తెలిపారు. గతంలో 2018-19లో అర్జెంటీనాలో వచ్చిన 'ఆండీస్ వైరస్' తరహాలోనే ఇది కూడా ఒక పరిమితమైన వ్యాప్తిగానే ఉంటుందని, ఇది పెద్ద మహమ్మారిగా మారే అవకాశం లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. హంటా వైరస్‌కు, కోవిడ్-19కు మధ్య ఉన్న అతిపెద్ద వ్యత్యాసం అవి వ్యాపించే విధానం. కోవిడ్-19 గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపించే శ్వాసకోశ వైరస్. కానీ, హంటా వైరస్ ప్రధానంగా జూనోటిక్ వ్యాధి (జంతువుల నుంచి మనుషులకు వచ్చేది). ఇది ఎలుకల మూత్రం, మల విసర్జితాలు లేదా లాలాజలం ద్వారా మనుషులకు సోకుతుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందడం చాలా అరుదు. కేవలం 'ఆండీస్ స్ట్రెయిన్' విషయంలో మాత్రమే సన్నిహిత సంబంధాలు ఉన్నవారి మధ్య వ్యాప్తి కనిపిస్తుంది. కోవిడ్ అంత వేగంగా ఇది వ్యాపించదు కాబట్టి, పెద్ద ఎత్తున మహమ్మారిగా మారే ప్రమాదం తక్కువని నిపుణులు చెబుతున్నారు. వ్యాధి సోకిన వారితో కాంటాక్ట్ ట్రేసింగ్, ఐసోలేషన్ వంటి ప్రజారోగ్య చర్యలు పాటించడం ద్వారా ఈ వైరస్ గొలుసును సులభంగా తెంచవచ్చని డాక్టర్ అబ్దిరహ్మాన్ మహమూద్ పేర్కొన్నారు. హంటా వైరస్ కేసుల వారీగా చూస్తే కోవిడ్ కంటే ఎక్కువ ప్రాణాంతకమైనది అయినప్పటికీ, అది సమర్థవంతంగా వ్యాపించలేదు కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. ఈ వైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ (వైరస్ సోకిన తర్వాత లక్షణాలు బయటపడే సమయం) ఆరు వారాల వరకు ఉండవచ్చని, అందుకే మరికొన్ని కేసులు వచ్చే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అథానమ్ గెబ్రియేసస్ తెలిపారు.

## 'రాయలసీమ ఇక రాయల్ సీమ'..
## సీఎం చంద్రబాబు ఆసక్తికర పోస్ట్

అమరావతి: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తిరుపతి జిల్లాలో సుమారు రూ. 2,200 కోట్ల వ్యయంతో మోటార్‌సైకిళ్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం ఈ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేసింది. ఈ శుభవార్తను సీఎం చంద్రబాబు తనదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. "రాయల్ ఎన్‌ఫీల్డ్ రాయలసీమలోకి దూసుకుపోతోంది! రాయలసీమ ఇప్పుడు రాయల్ సీమ" అనే క్యాప్షన్‌తో ఓ బుల్లెట్ బైక్ ఫొటోను ఆయన పంచుకున్నారు. ఈ ట్వీట్ కొద్దిసేపట్లోనే వైరల్‌గా మారింది. తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని వన్నెలూరు, రాళ్ళకుప్పం గ్రామాల్లో ఈ పరిశ్రమ కోసం ప్రభుత్వం 267 ఎకరాల భూమిని కేటాయించింది. రెండు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశను 2029 నాటికి, రెండో దశను 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఇండియా కూటమికి గుడ్ బై చెప్పిన డీఎంకే..

తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో భూకంపం వంటి పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మొదలైన విభేదాలు, ఇప్పుడు జాతీయ స్థాయిలో డీఎంకే - కాంగ్రెస్ మధ్య దశాబ్దాల కాలం నాటి పొత్తు తెగిపోయేలా చేశాయి. టీవీకే అధినేత విజయ్‌కు కాంగ్రెస్ మద్దతు తెలపడంపై ఆగ్రహంగా ఉన్న డీఎంకే, చివరకు కాంగ్రెస్‌తో బంధాన్ని అధికారికంగా తెంచుకుంది. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, లోక్‌సభలో తమ పార్టీ సభ్యులకు కాంగ్రెస్ ఎంపీలతో కాకుండా విడిగా సీటింగ్ కేటాయించాలని డీఎంకే ఎంపీ కనిమొళి స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. కాంగ్రెస్‌తో పొత్తు ముగిసినందున, ఇకపై వారితో కలిసి కూర్చోవడం సముచితం కాదని ఆమె స్పష్టం చేశారు. ఈ నిర్ణయం 'ఇండియా' కూటమికి జాతీయ స్థాయిలో పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. రాజకీయ వైరం ఇప్పుడు క్షేత్రస్థాయిలో భౌతిక దాడులకు దారితీసింది. మైలదుత్తురైలో కాంగ్రెస్ కార్యకర్తలపై డీఎంకే మద్దతుదారులు దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిన్నటి వరకు మిత్రపక్షాలుగా ఉన్న ఇరు పార్టీల శ్రేణులు ఇలా వీధుల్లో ఘర్షణకు దిగడం తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అగ్రనాయకత్వం మధ్య మొదలైన విభేదాలు కార్యకర్తల మధ్య శత్రుత్వానికి దారితీయడం ఆందోళన కలిగిస్తోంది. కాంగ్రెస్ దూరం కావడంతో డీఎంకే ఇప్పుడు ఒంటరిగా లేదా కొత్త మిత్రుల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ అండగా నిలవడంతో రాష్ట్రంలో కొత్త పవర్ సెంటర్ ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిణామాలు కేవలం తమిళనాడుకే పరిమితం కాకుండా, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కూడా ప్రతిపక్షాల ఐక్యతపై ప్రభావం చూపేలా ఉన్నాయి.

## మనం విజయానికి చాలా దగ్గర్లోనే ఉన్నాం..

"ఈ విజయం మీ కఠోర శ్రమకు దక్కిన గుర్తింపు. ఉన్నత విద్య అనే తదుపరి దశలోకి పూర్తి నమ్మకంతో అడుగు పెట్టండి" అని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. అదే సమయంలో, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన వారు నిరాశ చెందవద్దని ఆయన సూచించారు. "విజయం సాధించలేకపోయిన వారు కుంగిపోవద్దు. మళ్లీ ప్రయత్నించండి. మనం విజయానికి చాలా దగ్గరలోనే ఉన్నామని గుర్తుంచుకోండి" అంటూ వారికి భరోసా ఇచ్చారు. విద్యార్థులందరి భవిష్యత్తు ఉజ్వలంగా ప్రకాశించాలని విజయ్ ఆకాంక్షించారు. "మంచి జరుగుతుంది! విజయం తథ్యం!" అంటూ తనదైన శైలిలో వారికి స్ఫూర్తినిచ్చారు.

## పాలనలో టెక్నాలజీ, మానవీయత రెండూ ముఖ్యం

మొదటి పేజి తరువాయి

అధికారులకు ఆయన హితవు పలికారు. శుక్రవారం జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండో రోజు ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాలనా వ్యవస్థలో వేగం, పారదర్శకతతో పాటు మానవతా విలువలకు పెద్దపీట వేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఫైళ్ల క్లియరెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం (పీజీఆర్ఎస్), టెక్నాలజీ వినియోగం వంటి పలు కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.

### అర్జీల పరిష్కారంలో బ్రాండ్ ఇమేజ్ రావాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో రాష్ట్రం ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను సంపాదించుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొందరు అధికారులు అర్జీలను తీసుకుని కార్లలో పడేస్తున్నారనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇలాంటి అలసత్వం పునరావృతం కావొద్దని గట్టిగా హెచ్చరించారు. "ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి. కాగితాలు తీసుకుని పక్కన పడేయడం కాదు, సమస్య పరిష్కారమైతేనే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది" అని అన్నారు. ఇందుకు అనుగుణంగా 'ప్రజా దర్బార్' వంటి ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సింగపూర్ తరహాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి కూర్చుని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా, ప్రతి సోమవారం కలెక్టరేట్లలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే మాదిరిగానే, ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో 'ఫీల్డ్ గ్రీవెన్స్ డే' నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్లు 'గుడ్ విల్ మిషన్' గా క్షేత్రస్థాయికి వెళ్లి, ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని నాలుగు సార్లు సందర్శించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఫైళ్ల క్లియరెన్స్‌లో సత్వర స్పందన

ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందాలంటే ఫైళ్ల క్లియరెన్స్ అత్యంత కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు. గత మూడు నెలలతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ సగటు సమయం 10 రోజుల నుంచి 2 రోజులకు తగ్గడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే డిస్పోజ్ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు, ఎస్పీలు కొనసాగించాలని, 24 గంటల్లోపు ఇ-ఫైల్స్ పరిష్కరించేలా శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పనితీరులో వెనుకబడిన అధికారులు వేగం పెంచుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై మాన్యువల్ ఫైళ్లకు స్వస్తి పలికి, జిల్లా స్థాయి నుంచి హెచ్ఓడీల వరకు తప్పనిసరిగా ఇ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు.

ఆన్‌లైన్ సేవలతో అవినీతికి చెక్

ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకూడదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమయం ఆదా అవ్వడంతో పాటు, అవినీతికి కూడా అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. 'వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర' ద్వారా ఇప్పటికే 29 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని, డిసెంబరు నాటికి 100 శాతం ప్రభుత్వ సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని లక్ష్యం నిర్దేశించారు. స్మార్ట్ ఫోన్లు లేని 34 శాతం కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని, మాన్యువల్ టచ్ పాయింట్ల వద్ద వారికి వాట్సాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. తుపాను, పిడుగుల వంటి ప్రకృతి వైపరీత్యాల హెచ్చరికలను నేరుగా ప్రజల మొబైళ్లకే పంపే వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును, రోజువారీ లక్ష్యాలను ఒకే వేదికపై పర్యవేక్షించేందుకు వీలుగా ఒక సమగ్ర డ్యాష్‌బోర్డును రూపొందిస్తున్నామని తెలిపారు. రాబోయే 90 రోజుల్లో ఈ డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తెస్తామని సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశీలకుడిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా... బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలో బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించి, 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెరదించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాలకు గాను 207 సీట్లు గెలుచుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ నేపథ్యంలో శాసనసభాపక్ష నేత ఎన్నిక కోసం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సహ పరిశీలకునిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి నందిగ్రామ్‌తో పాటు భవానీపూర్ స్థానం నుంచి కూడా గెలుపొందారు. ముఖ్యంగా భవానీపూర్‌లో తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం ఆయనకు కలిసొచ్చింది. మే 9న కోల్‌కతాలోని ప్రసిద్ధ బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉంది. సువేందు అధికారి ఎన్నికతో రాష్ట్రంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్.. మమత ముందున్న మార్గం ఏంటి?..

మొదటి పేజి తరువాయి

మమతా బెనర్జీ నిరాకరించడంతో గవర్నర్ ఆర్.ఎన్. రవి శాసనసభను అధికారికంగా రద్దు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ గడువు గురువారం అర్ధరాత్రితో ముగియనున్న నేపథ్యంలో రాజ్‌భవన్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(2)(బి) ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, మే 7 నుంచి శాసనసభను రద్దు చేస్తున్నట్లు గవర్నర్ తన ఉత్తర్వులలో స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని మమతా బెనర్జీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ రాజకీయ వివాదం న్యాయస్థానాలకు చేరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### రాజ్యాంగం ఏం చెబుతోంది?

ప్రస్తుత పరిస్థితులపై రాజ్యాంగ నిపుణులు స్పష్టతనిస్తున్నారు. విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీకి చెందిన స్వప్నిల్ త్రిపాఠి ఎన్డీటీవీకి ఈ విషయంపై వివరణ ఇచ్చారు. ఆర్టికల్ 174(2)(బి) కింద అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత మంత్రిమండలికి రాజ్యాంగబద్ధమైన పునాది ఉండదని ఆయన తెలిపారు. "ఇటువంటి పరిస్థితుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తాత్కాలికంగా ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా మాత్రమే కొనసాగే అవకాశం ఉంటుంది. అది కూడా గవర్నర్ కోరితేనే సాధ్యం. ఇది కేవలం రాజ్యాంగ సంప్రదాయం మాత్రమే. కచ్చితమైన నిబంధన కాదు. ఈ పరివర్తన దశను నిర్వహించడంలో గవర్నర్‌కు పూర్తి విచక్షణాధికారం ఉంటుంది" అని ఆయన వివరించారు. మమతా బెనర్జీ రాజీనామాకు నిరాకరించడం వల్ల రాజ్యాంగపరంగా యథాతథ స్థితిలో ఎటువంటి మార్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి దశలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలలో మెజారిటీ ఉన్న నాయకుడిని ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆహ్వానించాల్సి ఉంటుంది.

### మమత ముందున్న మార్గాలు

ప్రస్తుతానికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు మమతా బెనర్జీకి రాజ్యాంగబద్ధంగా ఎటువంటి ఆస్కారం లేదు. ప్రభుత్వం సమష్టిగా బాధ్యత వహించాల్సిన శాసనసభే ఉనికిలో లేనప్పుడు, సీఎం పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉండదు. ఎన్నికైన ఎమ్మెల్యేల మద్దతుతోనే ముఖ్యమంత్రికి ప్రజాస్వామ్యబద్ధమైన అధికారం లభిస్తుంది. అసెంబ్లీ రద్దవడంతో ఆ అధికారం కోల్పోయినట్లే అవుతుంది. ఒకవేళ ఎన్నికల ప్రక్రియ లేదా ఫలితాలపై ఏవైనా అభ్యంతరాలుంటే, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం 'ఎన్నికల పిటిషన్' ద్వారా సవాలు చేయడమే సరైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పిటిషన్‌ను సంబంధిత హైకోర్టులో దాఖలు చేసి, నిర్దిష్ట నియోజకవర్గంలో చట్ట ఉల్లంఘన జరిగిందని నిరూపించాల్సి ఉంటుంది.

## పుదుచ్చేరిలో... ఐదోసారి సీఎం అవుతున్న రంగస్వామి

పుదుచ్చేరి : పుదుచ్చేరి సీఎం రంగస్వామి చరిత్రపుట్లోలకి ఎక్కబోతున్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో, రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. మొత్తం 30 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 16 స్థానాలు అవసరం కాగా, ఎన్డీయే కూటమి 18 స్థానాలను (ఏఐఎన్ఆర్సీ-12, బీజేపీ-4, స్వతంత్రులు-2) కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. రంగస్వామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్సీ 16 స్థానాల్లో పోటీ చేసి 12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. డీఎంకే 5, కాంగ్రెస్ ఒక్క స్థానానికి పరిమితం అయ్యాయి. పుదుచ్చేరి రాజకీయాల్లో అత్యంత సామాన్యుడిగా, మృదుభాషిగా పేరున్న రంగస్వామిని ఎమ్మెల్యేలందరూ తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో, త్వరలోనే ఆయన ఐదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విజయం రంగస్వామి వ్యక్తిగత ఇమేజ్‌కు నిదర్శనం మాత్రమే కాకుండా, పుదుచ్చేరిలో ఎన్డీయే పట్టును మరింత బలోపేతం చేసింది.

## గంటల్లోనే ఫైళ్లు క్లియర్ కావాలి..
## 90 రోజుల్లో అందుబాటులోకి సింగిల్ డ్యాష్‌బోర్డు

అమరావతి: ప్రభుత్వ పాలనలో వేగం, పారదర్శకత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమరావతి సచివాలయంలో రెండో రోజు కొనసాగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన ఫైళ్ల క్లియరెన్స్, టెక్నాలజీ వినియోగంపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా అందాలంటే ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం ఉండకూడదని, ప్రతి ఫైల్‌ను 24 గంటల్లోపు పరిష్కరించేలా మంత్రులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్ సమయం రోజుల నుంచి గంటలకు తగ్గడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత మూడు నెలలతో పోలిస్తే ఫైళ్ల క్లియరెన్స్ సమయం సగటున 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గిందని ఐటీ కార్యదర్శి వివరించారు. ఈ విషయంలో వేగంగా పనిచేస్తున్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, కార్యదర్శులను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. అయితే, ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన కొందరు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు తమ పనితీరును మెరుగుపరుచుకుని, వేగం పెంచాలని సూచించారు. ఇకపై మండల స్థాయి వరకు మాన్యువల్ ఫైళ్లు లేకుండా, కేవలం ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలని సీఎం సూచించారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 29 లక్షల మందికి వాట్సప్ గవర్నెన్స్‌పై శిక్షణ ఇచ్చామని, 90 శాతం సేవలు వాట్సప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అన్ని ప్రభుత్వ సేవలను వాట్సప్‌లో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతి, దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు వేర్వేరు వెబ్‌సైట్లు, డ్యాష్‌బోర్డులు ఉండటం వల్ల సమన్వయం కష్టమవుతోందని, అన్ని శాఖల డేటాను ఇంటిగ్రేట్ చేసి 'డేటా లేక్' కిందకు తీసుకురావాలని సీఎం ఐటీ శాఖకు సూచించారు. దీనిపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి లోకేశ్, అన్ని శాఖల పనితీరును తెలిపే కీలక సూచికలతో (ఖ్రా×ం) ఒకే డ్యాష్‌బోర్డును 90 రోజుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల రోజువారీ లక్ష్యాలను పర్యవేక్షిస్తూ త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు. ఈ సమావేశంలో పలు ఇతర అంశాలపై కూడా సీఎం ఆదేశాలు జారీ చేశారు. తుపానులు, పిడుగుల వంటి ప్రకృతి వైపరీత్యాల హెచ్చరికలను నేరుగా ప్రజల మొబైళ్లకే పంపాలని, తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు సీవీడ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణాభివృద్ధి సంస్థలు (యూడీఏ), మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

## ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం వద్దు... రాజ్యాంగబద్ధంగా నడుచుకోండి

తమిళనాడు: తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, పాత శాసనసభ కూడా రద్దయిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం చేయడం తగదని ఆయన హితవు పలికారు. ఈ మేరకు స్టాలిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. "తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా విడుదల చేసింది. దీనికి తోడు, పాత శాసనసభను రద్దు చేస్తూ గౌరవనీయ గవర్నర్ గారు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు" అని ఆయన గుర్తుచేశారు. "ఈ పరిస్థితుల్లో రాష్ట్ర సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసేందుకు కొత్త ప్రభుత్వం ఏర్పడటం అత్యవసరం. ఇది కేవలం కాలం యొక్క ఆవశ్యకత మాత్రమే కాదు, ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన విధి" అని స్టాలిన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అందువల్ల, ప్రభుత్వ ఏర్పాటులో ఎలాంటి ఆలస్యం జరగకుండా, రాజ్యాంగం ప్రకారం కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలను గవర్నర్ వెంటనే తీసుకోవాలని డీఎంకే తరపున తాను కోరుతున్నట్లు స్టాలిన్ స్పష్టం చేశారు.

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి..
## అడ్డదారులు తొక్కొద్దు: యువతకు కొండా సురేఖ సూచన

హైదరాబాద్: వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

## ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో సాంకేతికతను జోడించి, ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగాన్ని పెంచడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఈ-ఫైళ్ల పరిష్కారంలో చూపిన చొరవ ఒక సరికొత్త రికార్డుకు దారితీసింది. గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సగటున 5 గంటల సమయం పట్టేది. అయితే, మంత్రి అచ్చెన్నాయుడు తన శాఖకు సంబంధించిన ఫైళ్లను అత్యంత వేగంగా పరిశీలించి, ఆ సమయాన్ని 2 గంటల 49 నిమిషాలకు తగ్గించారు. పరిపాలనలో జాప్యాన్ని తగ్గించి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్న తీరును కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఈ-ఫైళ్ల విధానం అమలులోకి రావడం వల్ల ఫైళ్లు ఎక్కడ ఆగిపోయాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వీలుంటుంది. అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ శాఖ ఈ సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటూ ముందంజలో ఉందని అధికారులు చెబుతున్నారు. రోజుల తరబడి పెండింగ్‌లో ఉండే ఫైళ్లు ఇప్పుడు గంటల వ్యవధిలోనే పరిష్కారం కావడం అనేది పాలనలో పారదర్శకతకు నిదర్శనం. ఒక మంత్రి స్థాయిలో ఫైళ్లు ఇంత వేగంగా క్లియర్ అవ్వడం వల్ల కింది స్థాయి అధికారులపై కూడా సానుకూల ప్రభావం పెరుగుతుంది. రైతులకు సంబంధించిన పథకాలు, రాయితీలు లేదా ఇతర అనుమతులు త్వరగా మంజూరు కావడానికి ఈ వేగం ఎంతగానో దోహదపడుతుంది.

## మూసీ ప్రాజెక్టు.. తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు

మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలి

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. డీపీఆర్ వివరాలను మంత్రులకు అధికారులు అందజేశారు. తొలిదశలో చేపట్టే పనులకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)తో చర్చలు ముగిశాయని ఉపసంఘానికి తెలిపారు. తొలిదశలో రూ.7,055 కోట్లతో మూసీ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

## ఎస్‌హెచ్‌జీలకు రూ.26,621 కోట్ల రుణాలు

హైదరాబాద్: మహిళా సంఘాల వార్షిక రుణ ప్రణాళిక విడుదల అనంతరం మంత్రి సీతక్క మాట్లాడారు. 'ఐదేళ్లలో రాష్ట్రంలోని మహిళా సంఘాలకు బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా రూ.లక్ష కోట్ల రుణ లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తాం. గత రెండేళ్లలో రూ.40 వేల కోట్ల లక్ష్యానికి గాను రూ.60 వేల కోట్ల రుణాలు ఇచ్చాం. మహిళా సంఘాలకు రుణాలిప్పిస్తూ వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకుంటున్నాం. వడ్డీ లేని రుణ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం' అని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘా(ఎస్‌హెచ్‌జీ)లకు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. ఎస్‌హెచ్‌జీలకు 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.26,621.47 కోట్ల రుణసాయం అందించాలని నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.25,228.89 కోట్ల రుణాలు అందించగా.. ఈ ఏడాది దానికంటే రూ.1,392.58 కోట్లు ఎక్కువ సాయం చేయనుంది. ఈ మేరకు హైదరాబాద్ ప్రజాభవన్‌లో మహిళా సంఘాల 2026-27 వార్షిక రుణ ప్రణాళికను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, కమిషనర్, సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్ విడుదల చేశారు.

రుణ ప్రణాళిక ముఖ్యాంశాలివి.. రాష్ట్రవ్యాప్తంగా 4.37 లక్షల ఎస్‌హెచ్‌జీలలో 46.68 లక్షల మంది సభ్యులున్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి మహిళా సంఘాలకు మొత్తం రూ.38,068.43 కోట్ల బకాయిలున్నాయి. మహిళా సంఘాల్లో సభ్యులైన 45.20 లక్షల గృహాలకు రుణసాయం అందింది. రాష్ట్రంలో 4,33,975 సంఘాలకు ఈ ఏడాది రుణసాయం అందిస్తారు. కుటీర పరిశ్రమల కోసం 2,20,000 మందికి చేయూత ఇవ్వనున్నారు. ప్రస్తుతం 1.40% ఉన్న నిరర్థక ఆస్తుల(ఎన్‌పీఏ) శాతం స్థాయి సున్నాకి తగ్గించాలన్నది లక్ష్యం. ప్రతి జిల్లాలో కనీసం ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 50 మండలాల్లో 100% డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు. వడ్డీ రాయితీ కింద 2023 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు 4,38,556 సంఘాలకు రూ.397.66 కోట్లు విడుదలయ్యాయి. మరణించిన మహిళల కుటుంబసభ్యులకు రూ.46 కోట్లు చెల్లించారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద 2.36 లక్షల సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు రూ.4,166.28 కోట్లు అందాయి. క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు అద్దెకివ్వడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మహిళా సంఘాల ఆదాయం ఆర్జిస్తున్నాయి.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# అభివృద్ధి పయనంలో ముబారక్పూర్ సమస్యలు వివరించండి వెంటనే స్పందిస్తాను సర్పంచ్ నవీన్

గ్రామ అభివృద్ధి తన ధ్యేయం అంటున్న సర్పంచ్ నవీన్



## గ్రామ వార్డులో కొత్త బోర్ స్టార్టర్ ఏర్పాటు

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ముబారక్పూర్ గ్రామ ప్రజల సాగు మరియు త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శుక్రవారం రోజున వార్డులో ఉన్న పాత బోర్ మోటార్ స్టార్టర్‌ను తొలగించి, దాని స్థానంలో నూతన ఆధునిక స్టార్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. గత కొంతకాలంగా పాత స్టార్టర్ మాటిమాటికీ పాడవుతుండటంతో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతోందని గుర్తించిన స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ ఏర్పాటు చేశారు. సందర్భంగా సర్పంచ్ నవీన్ ప్రజల కనీస అవసరాలైన నీరు, విద్యుత్ వంటి సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. వార్డ్ మెంబర్ జ్యోతి రామచందర్ పర్యవేక్షణలో ఈ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి.స్టార్టర్ మార్పుతో ఇకపై నీటి సరఫరాలో అంతరాయం కలగదని వారు ధీమా వ్యక్తం చేశారు. సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించినందుకు వార్డు ప్రజలు సర్పంచ్ నవీన్ కి మరియు వార్డ్ మెంబర్ జ్యోతి రామచందర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# డిసిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను కలిసిన ఐయుఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా




ఖమ్మం, నేటి శుభోదయ ::: కేరళలో కాంగ్రెస్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ కూటమి (యు.డి.ఎఫ్) పెద్ద ఎత్తున విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా శుక్రవారం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మరియు (యు.డి.ఎఫ్) కూటమి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలు పెద్ద ఎత్తున ఘన విజయాన్ని సాధించి కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే కేరళ రాష్ట్రంలో కూడా అమలు చేస్తారని ఆయన అన్నారు. పెద్ద ఎత్తున కేరళ రాష్ట్రంలో విజయం సాధించిన సందర్భంగా ఇద్దరు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# ఖమ్మం నగరంలో ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి విషయంలో ఒరిగింది ఏమీ లేదు

: సిపిఐ నేత మహమ్మద్ సలాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఐదు సంవత్సరాల్లో ప్రజలకు గత బిఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి పనుల పురోగతిలో ఒరిగింది ఏమీ లేదని అభివృద్ధి శూన్యం మాత్రమేనని కేవలం రాజకీయాల లబ్ది కోసమే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు గోడలు దూకడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం అన్నారు. శుక్రవారం స్థానిక లెనిన్ నగర్ లో ఎస్ కే చానా అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సలాం మాట్లాడుతూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి అధ్వానంగా మారిందని ఆరోపించారు . ఒక మంత్రి డివైడర్లు వేస్తారు,మరో మంత్రి వాటిని కూల్చివేస్తారని ఇది అభివృద్ధి కాదని కేవలం పర్సంటేజ్ డబ్బుల కోసమే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కనీసం ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని పరిస్థితుల్లో ఉందని, మిషన్ భగీరథ పైపులైన్లు వేసి మీటర్లు బిగించారని ఇప్పుడు అవి ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. కేవలం కాంట్రాక్టర్లతో లాలూచీపడి ఎక్కడపడితే అక్కడ పైపులు వేశారని దొంగిలించి పోయినవి అని సలాం అన్నారు. నగరంలో దీర్ఘకాలిక సమస్యలు యధావిధిగా ఉన్నాయని, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, డంప్ యార్డు, వాటర్ ఫిల్టర్ బెడ్స్, స్టోరేజ్ ట్యాంకులు, అండర్ డ్రైనేజ్ సిస్టం ఫుట్ పాతులు ట్రాఫిక్ సమస్యలు ట్రాఫిక్ సిగ్నల్స్ అండర్ బ్రిడ్జి నగరానికి జనాభా ప్రకారంగా స్మశానవాటికలు అన్ని కులాలకు సంబంధించిన వాటిని స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ పాలన కాకుండా అఖిలపక్ష కమిటీ వేసి నగరంలో అభివృద్ధి కోసం కృషి చేయడం కోసం పూర్తిగా నిర్ణయం తీసుకోవాలని సలాం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, జిల్లా నాయకులు జాలా నరసింహారావు, ఎస్ కే సైదా, నగర నాయకులు ఎండి రహిమాన్, సతీష్ రెడ్డి, ఎండి మజీద్, డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా తక్షణమే ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయాలి

– తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్ర కుమార్



జూలూరుపాడు, నేటి శుభోదయ ::: జూలూరుపాడులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్రాలలో అకాల వర్షాలకు తడుస్తున్నటు వంటి వరి ధాన్యం, మొక్కజొన్నలు తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సొసైటీ కొనుగోలు కేంద్రం ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి నరేంద్ర కుమార్ మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలలో వేలాది బస్తాలు ధాన్యం, మొక్కజొన్నలు మూలుగుతోందని అన్నారు. నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చిన పంటను తేమ శాతం ఎక్కువగా ఉందని, తాలు ఎక్కువగా, రంగు మారింది అంటూ అధికారులు పలు విధాలుగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. పంట వివరాలను నమోదు చేయడానికి యాప్ మూసివేశారని, దీనిపై అవగాహన లేక పంట వివరాలు నమోదు చేయలేదని తెలిపారు. అధికారులు రైతు యాప్ ను నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సక్రమంగా ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న పలువురు ప్రైవేట్ వ్యాపారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను నిలువునా ముంచుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు అకాల వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు, మరోవైపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి పంట నష్టం జరుగుతుందని అన్నదాతలు ఆగమాగం అవుతున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రి పగలు లేకుండా వర్షం పడుతుందేమో అని కాపు కాయాల్సి వస్తుంది దీనివల్ల రైతులు కూడా ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో ఘోరంగా విఫలం చెందుతుందని విమర్శించారు. ఇకనైనా షరతులు లేకుండా రైతులు పండించిన మొత్తం పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల యావత్ రైతాంగాన్ని సమీకరించి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, ఎల్లంకి మధు తూము కోటయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, గార్లపాటి వీరభద్రం, ఎల్లంకి శీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థాన వేడుకలు



ఖమ్మం, ?సత్తుపల్లి, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న అరుదైన సందర్భాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు మిన్నంటాయి. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### - అచంచలమైన ప్రజా సేవకు నిదర్శనం
### : ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు మంత్రివర్గంలో తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాటి నుంచి నేటి వరకు అదే ఉత్సాహంతో ప్రజా సేవలో కొనసాగడం స్ఫూర్తిదాయకమన్నారు. నాలుగు దశాబ్దాల కాలంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి రంగంలో ఆయన చూపిన చొరవ ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాల్లో అజాతశత్రువుగా, అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. వారి రాజకీయ అనుభవం రాష్ట్రానికి, మరీ ముఖ్యంగా ఈ ప్రాంతానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

### ఘనంగా కేక్ కటింగ్

అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ తన తండ్రిపై సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు, నాయకులు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యకర్తలు తుమ్మల నాగేశ్వరరావు కి అనుకూలంగా నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.



### ఈ కార్యక్రమంలో

సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, సత్తుపల్లి, కల్లూరు ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, నియోజకవర్గంలోని అయిదు మండలాల అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,డీసీసీ నాయకులు, మహిళా,యూత్, ఎన్ ఎస్ యుఐ విభాగాల నాయకులు.సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.ద్వారకాపూరి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఈ వేడుకలతో కోలాహలంగా మారింది.

# నేడు తిరుమలాయపాలెంలో 'ప్రజా దర్బార్'

ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :: పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' శనివారం మండల కేంద్రంలో జరగనుంది. మధ్యాహ్నం 3:00 గంటల నుంచి తిరుమలాయపాలెం క్లస్టర్ పరిధిలోని ప్రజల వినతులు స్వీకరించేందుకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అధికారులు ఏర్పాట్లు చేశారు.

### - సమస్యల పరిష్కారానికి కృషి

భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, గృహజ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించ నున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు.

### - హాజరుకావాల్సిన గ్రామాలు

ఈ ప్రజా దర్బార్‌కు తిరుమలాయపాలెం క్లస్టర్ పరిధిలోని తిరుమలాయపాలెం, బాలాజీనగర్ తండా, వెదుళ్ళచెర్వు, కేశవాపురం, పిండిప్రోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తాళ్ళచెరువు, తిమ్మక్కపేట, అజ్మీరతండా, దమ్మాయిగూడెం, తెట్టెలపాడు, తిప్పారెడ్డిగూడెం, పడమటితండా, హైదర్సాయిపేట 15 గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావాలని అధికారులు సూచించారు.

### - సద్వినియోగం చేసుకోవాలి

క్లస్టర్ పరిధిలోని ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

# 10 న హైదరాబాదులో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

– బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల విజ్ఞప్తి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఈనెల 10వ తేదీన హైదరాబాదు నగరానికి విచ్చేయుచున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకంగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటన లో జనగణనలో కులగణన చేపట్టకుండా బీసీలను మరొకసారి మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కులగణన చేపడతామని ప్రకటించిన తర్వాతే తెలంగాణాలో అడుగు పెట్టాలని కుల గణన చేపడుతామని గతంలో హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన నరేంద్ర మోడీ సభకు బీసీలు ఎవరూ వెళ్ళవద్దని హైదరాబాదు అసెంబ్లీ ఎదుట గల అమరవీరుల స్థూపం వద్ద అఖిలపక్ష బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయడం ద్వారా బీసీలు తమ గళాన్ని విప్పాలని ఎందుకు బీసీల పట్ల ఇంత కఠిన వైఖరి అవలంబిస్తున్నారో బిజెపి నేతలు బహిరంగ ప్రకటన చేయాలని కోరారు . తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసే కేంద్రానికి పంపి సంవత్సరం అవుతున్నా ఎందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ బిల్లును తొక్కి పట్టిందో తెలంగాణ ప్రజలకు వివరించాలని వారు విజ్ఞప్తి చేశారు. బిజెపి పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అనే విషయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదరులు అర్థం చేసుకోవాలని, అది అగ్రవర్ణాల పార్టీ అని ఈ విషయం అనేక సందర్భాల్లో రుజువయిందని తెలిపారు . ప్రస్తుతం తమిళనాడులోని సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీని అధికారంలో రాకుండా ఉండేందుకు అనేక వక్రమార్గాలు అనుసరిస్తున్నారని ప్రజల తీర్పును అపహాస్యం పాలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. అమరవీరుల స్తూపం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం యాదవ్ తో పాటు అనేకమంది బీసీ ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని సకాలానికి హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వెంట బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దంతాల రాంబాబు ఉన్నారు.

# కోదాడలో ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై ఎమ్మెల్యే స్పందించాలి



కోదాడ, నేటి శుభోదయ ::: కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తక్షణమే స్పందించి ప్రజలకు జవాబు చెప్పాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మావతి రెడ్డి వ్యవహార శైలి పోయినోడే మంచోడు అన్న సామెతను గుర్తుకు తెస్తున్నదని చెప్పారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములలో ఉన్న విలువైన మట్టిని టిప్పర్లతో తరలిస్తుంటే యువత అడ్డుకొని సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించట్లేదని చెప్పారు. పట్టణంలో, మండల కేంద్రాలల్లో జరుగుతున్న విలువైన భూముల, స్థలాల కబ్జాల వివరాలను యువత ఫిర్యాదు చేసినా, ప్రసార మాధ్యమాల్లో ప్రచురించినా ఎవరూ మాట్లాడట్లేదని అన్నారు. ప్రజలు సమాకూర్చిన ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతభత్యాలు నెలనెలా టంచనుగా తీసుకొనే ఎమ్మెల్యేకు బాధ్యతగా ప్రజలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన నైతిక బాధ్యత తనపై ఉన్నదనే సత్యం విద్యావంతురాలైన పద్మావతిరెడ్డికి తెలియక పోవడం పట్ల విచారం వ్యక్తం చేసారు. డ్యూటీ చేయాల్సిన అధికారులు నిస్సంకోచంగా, బహిరంగంగా కబ్జాలకు పాల్పడుతున్న వారి వెనుక మాకంటే పెద్దవాళ్ళు ఉన్నారు, మేమేం చేయలేము అని చెప్తుండటం పట్ల విస్మయాన్ని వ్యక్తం చేసారు. అధికారుల కంటే పెద్దవారు అంటే ఎమ్మెల్యే అనేగా అర్థం వచ్చేది, కనుక ఎమ్మెల్యే తక్షణమే బాధ్యతతో స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఏరు దాటినాంక తెప్ప తగలేసినట్లు, గెలిచాను ఇక నాకు ప్రజలతో పనేంది అన్నట్లు ఎమ్మెల్యే వ్యవహరిస్తే కీలెరిగి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆకుల గాంధీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ నూతన వధూవరులు సాయికుమార్ గాంధీ-సారిక రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు. పసుపులేటి శ్రీనివాసరావు-కవిత దంపతుల ఏకైక కుమారుడు సాయికుమార్ గాంధీ పెళ్లి మెదక్ జిల్లా నర్సాపూర్ వాస్తవ్యులు ఈర్ల అశోక్ రెడ్డి-జ్యోతి దంపతుల ఏకైక కుమార్తె సారిక రెడ్డితో ఘనంగా జరిగింది. నర్సాపూర్ వెల్తుర్ది రోడ్డులో ఉన్న సాయికృష్ణ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో బుధవారం వీరి పెళ్లి జరుగగా, రిసెప్షన్ ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపురం వల్లభి రోడ్డులోని సూర్య ఆగ్రో ఫామ్స్ నందు గురువారం రాత్రి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆకుల గాంధీ, గుండ్లపల్లి శేషగిరిరావు,గుండపనేని నర్సింహారావు,చిట్టంశెట్టి శ్రీనివాసరావు,యామిని తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు సాయికుమార్ గాంధీ-సారికలను ఆశీర్వదించారు.

# ఆహ్లాదాన్ని కలిగిస్తున్న ఎగ్జిబిషన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆధునిక సాంకేతిక యాంత్రిక యుగంలో నిత్యం సెల్‌ఫోన్లతో ఐఫోన్లతో కంప్యూటర్ సిస్టం లతో కాలక్షేపం చేసే పెద్దలకు పిల్లలకు ఊరటను ఆహ్లాదాన్ని ఆనందాన్ని కలిగిస్తుంది ఎగ్జిబిషన్. ప్రతి ఏటా వేసవి సెలవులలో పిల్లలకు ఆటవిడుపుట గా ఖమ్మం ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ మైదానం లో ఈసారి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈసారి ఎగ్జిబిషన్ లో వాటర్ ఫాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెయింట్ వీల్ కొలంబస్ తో పాటుగా పిల్లలకు ఆటవిడుపుగా అనేక అంశాలతో ప్రదర్శన లు ఉన్నాయి. పెద్దలకు పిల్లలకు మహిళలకు అన్ని వర్గాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు కుటుంబ సమేతంగా ఆహ్లాదకరమైన వాతావరణ లో ఎగ్జిబిషన్ కొనసాగుతుంది. ఖమ్మం కి వేసవికాలంలో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పవచ్చు.

# మంత్రి తుమ్మల చే ప్రసంశలు అందుకున్న పాలెపు దంపతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ దంపతులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశంసల వర్షం కురిపించారు. ఖమ్మం నగరంలో ఏ డివిజన్ లో జరగనన్ని అభివృద్ధి పనులు మీ డివిజన్ లో జరిగాయని తెలిపారు. ఇలాగే భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి కి తోడ్పాటు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనంతరం పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ లను సత్కరించారు. శుక్రవారం తో కార్పొరేటర్ లు దిగ్విజయంగా ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ వీడ్కోలు అభినందన సభలో పాల్గొని 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ దంపతులు సన్మానించి, మెమెంటో, అభినందన పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, కమీషనర్ అగస్త్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానంపై మా సహకారం ఉంటుంది

**ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం**

**- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: 'తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ముఖ్యం. రక్తదానం విషయంలో మా సహకారం ఉంటుంది' అని ఖమ్మం నగర ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని శుక్రవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సంస్థతో తనకు అనుబంధం ఉందని, తలసేమియా పిల్లల కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థకు పలుమార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా శిబరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తలసేమియా చిన్నారులకు రక్తం కావాలంటే పోలీస్ శాఖ తరుపున తాము సహకరిస్తామని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు జీవితంలో మంచిగా చదువుకుని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్తదానంతోపాటు ఇతర ఏ అంశంలోనైనా తమ సహకారం పిల్లలకు ఉంటుందని పేర్కొన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన వ్యాధి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణిలు రొటీన్ హిమోగ్లోబిన్, ఎలక్ట్రోఫ్లోరోసిస్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. దీని వల్ల మనది ఏ రకమైన హిమోగ్లోబిన్ అనేది తెలుస్తుందని, ఈ టెస్ట్‌కు ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు కావని తెలిపారు. పెళ్లికి ముందు కూడా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఏఆర్ ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ చిన్నారులను మాములు మనుషులుగానే చూడాలని, వారికి అవసరమైన మందులు, రక్తం అందిస్తూనే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఇందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన 'వివాహనికి ముందు హెచ్‌బిఏ2 టెస్ట్' స్కిట్ ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు.



చిన్నారులకు అవసరమైన రక్తదానం, చికిత్సలకు ఆర్థికసాయం చేసిన దాతలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తలసేమియా వ్యాది రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్థతో కలిసి పని చేస్తామని టీఎంసీ జి.సుజాత రాణి అన్నారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, సతీష్, నారాయణ చౌదరి, మానస, బివిఎన్ కృష్ణ, నరేష్, లక్ష్మీదీపా, శ్రావణి, మెప్మా ఖమ్మం సీవో ద్రౌపది, సంస్థ బాధ్యులు పి.పావని, పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీ కిరిటీ, పి.ప్రియ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళిత సియం గా ఎదిగితే ఎందుకు భయం

**తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చకు తెర**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ తమిళనాడు రాజకీయాల్లో దళిత ముఖ్యమంత్రి అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిందన్నారు. నటుడు, రాజకీయ నాయకుడు జోసెఫ్ విజయ్ రాజకీయ ప్రవేశం తర్వాత రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ఎదుగుతున్న దళిత నాయకత్వాన్ని చూసి కొన్ని రాజకీయ శక్తులు భయపడుతున్నాయని విమర్శించారు. దళితుల ఓట్లు కావాలి కానీ దళిత నాయకత్వం వద్దు అనే ధోరణి ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తే వారే నాయకత్వం వహించే హక్కు కలిగి ఉంటారు. అని మందడి ఇజ్రాయిల్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తమిళనాడులో ప్రజా తీర్పును గౌరవిస్తూ జోసెఫ్ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. భారత రాజకీయాల్లో కుల సమీకరణాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయని, అయితే చదువుకున్న యువత మాత్రం "ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాలి కానీ కులానికి కాదు" అనే భావనతో ముందుకు వస్తోందన్నారు. దళిత వర్గాలు రాజకీయంగా చైతన్యం సాధిస్తే సంప్రదాయ రాజకీయ సమీకరణాలు మారిపోతాయనే భయం కొందరిలో కనిపిస్తోందని ఆరోపించారు. జోసెఫ్ విజయ్ రాజకీయ ప్రస్థానం యువత, మధ్యతరగతి, సామాజిక న్యాయం కోరే వర్గాలను ఆకర్షిస్తోందని, భవిష్యత్తులో తమిళనాడు రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. దళిత సీఎం అంశం ఇప్పుడు కేవలం నినాదంగా కాకుండా సామాజిక సమానత్వంపై జరుగుతున్న పెద్ద చర్చగా మారిందన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్



**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం తిరుమలాయపాలెం హెడ్‌క్వార్టర్స్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి సంబంధించి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, కూర్చోవడానికి సౌకర్యాలు, వినతిపత్రాల స్వీకరణ కౌంటర్లు, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంపీడీవో షేక్ సిలర్, ఎమ్మార్వో లూథర్ విల్సన్, ఎంపీవో ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, తిరుమలాయపాలెం సర్పంచ్ ధరావత్ సుజాత నరసింహారావు, మందడి ఇజ్రాయిల్, కొక్కిరేణి ఉపసర్పంచ్ సిరిగదే ఉపేందర్, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, చీమ లక్ష్మయ్య, దొడ్డ గురవయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.**

# డోర్నకల్ 'చదరంగం' విభజన సెగలతో మారుతున్న సమీకరణాలు

**- నలుగురు నేతలు, రెండు నియోజకవర్గాలు**

**- ముసా నేతల్లో మూడో ప్రత్యామ్నాయం అవసరం**

ఖమ్మం, డోర్నకల్, :: ( స్పెషల్ కరస్పాండెంట్, "నేటి శుభోదయ" ) ::: తెలంగాణ రాజకీయాల్లో డోర్నకల్ నియోజకవర్గానికి ఎప్పుడూ ఒక ప్రత్యేకత ఉంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందా...? నియోజకవర్గాల పునర్విభజన అనే అస్త్రం ఇక్కడ దశాబ్దాల రాజకీయ శత్రుత్వాలను స్నేహాలుగా మారుస్తోందా... అంటే అవుననే అంటున్నాయి. క్షేత్రస్థాయి పరిణామాలు. ముఖ్యంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నలుగురు ఉద్దండులు. నియోజకవర్గాన్ని 'లోపాయకారీగా' పంచుకున్నారనే వార్త ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

### - రెడ్యానాయక్ చూపు మరిపెడ వైపు...!

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తిరుగులేని నేతగా, సుదీర్ఘ ఎమ్మెల్యే, గతంలో ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా పేరున్న రెడ్యా నాయక్, ఇప్పుడు తన వ్యూహాన్ని మార్చారు. డోర్నకల్ కోటను సుదీర్ఘకాలం ఏలిన ఈయన, భవిష్యత్తులో మరిపెడ కేంద్రంగా కొత్త నియోజకవర్గం వస్తుందని బలంగా నమ్ముతున్నారు. ఒకప్పుడు తన ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న సత్యవతి రాథోడ్ తో విభేదాలు పక్కన పెట్టి 'సర్దుబాటు రాజకీయం' మొదలుపెట్టారు. మరిపెడ కేంద్రంగా తన రాజకీయ వారసత్వాన్ని సుస్థిరం చేసుకోవడం, తన వర్గాన్ని కాపాడుకోవడం కోసం ఎప్పుడు ఆయన ముందున్న లక్ష్యం.

### - డోర్నకల్ పీఠంపై సత్యవతి రాథోడ్ కన్ను

టీడీపీ నుంచి బిఆర్ఎస్ వరకు తనదైన ముద్ర వేసిన సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గతంలో మంత్రి అనుభవం ఉన్న ఈమె ఇప్పుడు డోర్నకల్ నియోజకవర్గంపై పట్టు సాధించాలని చూస్తున్నారు. రెడ్యా నాయక్ మరిపెడకు పరిమితమైతే, డోర్నకల్ బాధ్యతలు తనవేనని ఆమె భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు, గిరిజన ఓటర్లను ఏకం చేస్తూ, తన ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.

### - మరిపెడపై ఎమ్మెల్యే రామ చంద్రునాయక్ గురి

ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, అధికార పక్షంలో ఉంటూనే తన భవిష్యత్తులో తన స్థానాన్ని ఖరారు చేసుకుంటున్నారు.

కాంగ్రెస్ లో తనకు గట్టి పోటీ ఇస్తున్న నెహ్రూ నాయక్ కు చెక్ పెడుతూ, తను మరిపెడ నుంచి పోటీ చేసేలా వ్యూహరచన చేస్తున్నారు. ప్రభుత్వ పదవులతో మరిపెడ ప్రాంతంలో అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు ద్వారా తన ఓటు బ్యాంకును పదిలం చేసుకుంటున్నారు.

### - డోర్నకల్ 'హ్యాండ్' నెహ్రూదేనా

కాంగ్రెస్ కేడర్ లో పట్టున్న నాయకుడిగా పేరున్న నెహ్రూ నాయక్, డోర్నకల్ నియోజకవర్గంపై ఆశలు పెట్టుకున్నారు. "నేను డోర్నకల్ వాడిని, ఇక్కడే ఉంటా" అనే నినాదంతో ఆయన ముందుకు వెళ్తున్నారు. ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ తో పాత వైరాలు ఉన్నప్పటికీ, నియోజకవర్గ విభజన ఆశతో ప్రస్తుతం 'కలిసి పని చేద్దాం' అనే సంకేతాలిస్తున్నారు.

ఇరువురు నేతలు కలిసి పర్యటిస్తుండటం కార్యకర్తలను ఆశ్చర్యపరుస్తోంది.


### ఈ 'లోపాయకారీ' ఒప్పందాలు ఓటర్లకు రుచిస్తాయా? అనేది ప్రశ్న.

ఈ నలుగురు నేతలు తాము ఎక్కడ పోటీ చేయాలనేది ముందే ఒక అవగాహనకు వచ్చినట్లు వారి పర్యటనలు, మాటలు స్పష్టం చేస్తున్నాయి. అయితే, ఇక్కడే ఒక చిక్కు వచ్చి పడింది. నియోజకవర్గం ఒకవేళ జనరల్ అయితే పరిస్థితి ఏంటి దశాబ్దాలుగా కేవలం ఓటర్లుగానే మిగిలిపోయిన బీసీ సామాజిక వర్గాలు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాయి. నేతల మధ్య కుదిరిన ఈ 'లోపాయకారీ పంపకాలు' సామాజిక స్ఫూర్తికి విరుద్ధమని, ఇది సామాన్య కార్యకర్తలకు, ఇతర సామాజిక వర్గాలకు చేసే ద్రోహమని మేధావి వర్గం భావిస్తోంది.

డోర్నకల్ లో పాత కోటలు కూలుతాయా? లేక కొత్త నియోజకవర్గాల సాకుతో పాత నేతలే మళ్లీ పాగా వేస్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా, ఈ నలుగురు నేతల 'డబుల్ గేమ్' డోర్నకల్ రాజకీయాల్లో ఒక సరికొత్త రసవత్తర చర్చకు దారితీస్తుంది.

# ఏ ఎస్ రావు నగర్ లో నేడు శ్రీ రాధేయ జ్యువెల్లర్స్ నూతన షోరూమ్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు......**




నేటి శుభోదయ ::నేరేడ్‌మెట్, మే 8: ఆభరణాల రంగంలో వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఎస్‌రావు నగర్‌లో శ్రీ రాధేయ జ్యువెల్లర్స్ నూతన షోరూమ్‌ను ఈ నెల 9న ఉదయం 10 గంటలకు ఘనంగా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు కమిని నర్సింంహులు, కమిని యశ్వంత,బుచ్చు రాకేష్ లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మైనం పల్లి హనుమంతరావు హాజరుకానున్నట్లు వెల్లడించారు.సంప్రదాయ నైపుణ్యానికి ఆధునిక డిజైన్లను మేళవిస్తూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా బంగారు, వెండి ఆభరణాల ప్రత్యేక కలెక్షన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. విశ్వసనీయత, నాణ్యత, ఆకర్షణీయ నమూనాలతో వినియోగదారుల మన్ననలు పొందేలా షోరూమ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిని నర్సింలు, కమిని యశ్వంత్, బచ్చు రాకేష్, కొండ అఖిల్, భోనగిరి శరత్‌తో పాటు యశస్విని, తేజస్విని ప్రత్యేకంగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆభరణాలాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వదించాలని కోరారు. ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్‌కే పురంలో "ఆపరేషన్ సిందూర్" అవగాహన సదస్సునేరెడ్ మెట్, మే 8:ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్‌కే పురంలో "ఆపరేషన్ సిందూర్" పేరుతో ప్రేరణాత్మక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఓసీ సెంటర్‌కు చెందిన మేజర్ అపరాజిత హాజరై విద్యార్థులతో మమేకమయ్యారు. దేశ రక్షణలో సాయుధ దళాల పాత్ర, సేవా భావం, ధైర్యం, క్రమశిక్షణ వంటి విలువల ప్రాముఖ్యతను ఆమె విద్యార్థులకు వివరించారు.దేశభక్తి, బాధ్యతాయుత వైఖరి, దేశ సేవ పట్ల అంకితభావం పెంపొందించుకోవాలని మేజర్ అపరాజిత విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం మొత్తం విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ అవగాహనను చాటుకున్నారు.ఈ సదస్సు ద్వారా నాయకత్వ లక్షణాలు, జాతీయ సేవా స్ఫూర్తి, దేశం పట్ల నిబద్ధత వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సందేశం అందిందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.

# ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్‌కే పురంలో "ఆపరేషన్ సిందూర్" అవగాహన సదస్సు




నేటి శుభోదయ ::నేరెడ్ మెట్, మే 8:ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్‌కే పురంలో "ఆపరేషన్ సిందూర్" పేరుతో ప్రేరణాత్మక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఓసీ సెంటర్‌కు చెందిన మేజర్ అపరాజిత హాజరై విద్యార్థులతో మమేకమయ్యారు. దేశ రక్షణలో సాయుధ దళాల పాత్ర, సేవా భావం, ధైర్యం, క్రమశిక్షణ వంటి విలువల ప్రాముఖ్యతను ఆమె విద్యార్థులకు వివరించారు.దేశభక్తి, బాధ్యతాయుత వైఖరి, దేశ సేవ పట్ల అంకితభావం పెంపొందించుకోవాలని మేజర్ అపరాజిత విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం మొత్తం విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ అవగాహనను చాటుకున్నారు.ఈ సదస్సు ద్వారా నాయకత్వ లక్షణాలు, జాతీయ సేవా స్ఫూర్తి, దేశం పట్ల నిబద్ధత వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సందేశం అందిందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.

# పంటలు కొనకుండా పండుగలేల

**- కళ్ళాల్లోనే మొక్కజొన్న ,ధాన్యం కుప్పలు - ప్రభుత్వం వెంటనే స్పందించాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, కొనుగోలు నిబంధనలు వలన రైతులు అరిగోస పడుతున్నారు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఎస్ కె మీరా అన్నారు.కొనుగొలు కేంద్రాల్లో సమస్యలతో రైతులు తలడిల్లుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో రైతు వారోత్సవాలు పేరు తో సభలు నిర్వహించడం సిగ్గుచేటుగా ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం ఖమ్మం రామకృష్ణ భవన్ లో ఖమ్మం డివిజన్ రైతు సంఘం సమావేశం చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షన జరిగిన జరిగింది.ఈ సందర్భంగా బొంతు రాంబాబు, ఎస్ కె మీరా మాట్లాడుతూ ఒకవైపు రైతులు కోతలు పూర్తయి పండించిన ధాన్యం కళ్ళల్లో కుప్పలుగా ఉండగా,రోజు కొక చోట అకాల వర్షం కురుస్తూ కంటికి కునుకు లేకుండా చేస్తుంటే రైతు కష్టాలు తీర్చాల్సిన ప్రభుత్వం వారోత్సవాలు పేరిట ఉత్సవాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంలో జిల్లాకు చెందిన వారి ముగ్గురు మంత్రులుగా ఉండటం జిల్లా ప్రజలకు లాభమా? శాపమా? అర్థం కాని పరిస్థితి జిల్లా ప్రజలకు నెలకొందని ఆయన యద్దేవా చేశారు.క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పంటల కొనుగోళ్లలో సర్కార్ ఆలస్యం రైతులకు శాపంగా మారిందన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కొనుగోళ్లు మొదలు పెట్టకపోవడం,మొదలుపెట్టిన చోట కొర్రీలు,కోతలతో జాప్యం చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 20 రోజుల నుంచి నెలరోజుల పాటు కల్లాల్లోనే రైతులు పడిగాపులు కాస్తున్నారని,తామంతా రోడ్లపై అరిగోస పడుతుంటే..ఇదే సమయంలో పండుగలెలా చేస్తారు? అంటూ రైతులు మండిపడుతున్నారు.పంటలు కొనడం చేతగావడంలేదు గానీ.. పండుగలు చేయడానికి ఉత్సాహం చూపుతారా? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నింటా నష్టాలు చవిచూస్తున్న రైతులు కష్టాలు,కన్నీళ్లతోనే ఉత్సవాల్లో పాల్గొనలా?అంటూ ఆయన ప్రశ్నించారు. మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కు పరిష్కారం చూపాలని, కాటాలు పూర్తి అయిన బస్తాలు తరలింపు కు అవసరమైన లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోడేపుడి వీరభద్రం, గుర్రం కృష్ణయ్య,జట్లా ఆనందరావు, చామకూరి రామారావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు,చావా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బస్సుల కోసం అగచాట్లు

ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థినీలు బస్సు స్టాప్ ల వద్ద బస్సులు ఏ వేళ్ళకు వస్తాయో ఎప్పుడు వస్తాయో పరీక్షా కేంద్రాలకు అనువుగా ఉంటాయో లేదో అని గురుకుల కళాశాలల అధికారులు విద్యార్థినిల కోసం ఆటోలను ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లి తిరిగి గురుకుల కళాశాలలో దింపడం జరుగుతుంది. దీనివల్ల అనేక ఆటోలను బుక్ చేసి అందులో లెక్కకు మించి విద్యార్థులు ఎక్కించుకోవడం జరుగుతుంది. దీనివల్ల ఆటోలలో వెళ్లడం వల్ల విద్యార్థినిలకు అసౌకర్యం ఏర్పడుతుందని తెలుస్తోంది. ఏదిఏమైనాప్పటికీ ఆటోలు విద్యార్థులను గమ్యస్థానాలకు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరవేస్తున్నారు. బస్సులకాయ్ వేచి చూడాల్సిన అవసరం లేదు. విద్యార్థినీల భద్రత కోసం ఎప్పటికప్పుడు అధ్యాపకుల పర్యవేక్షణ కూడా ఉంటుంది. మహిళలకు విద్యార్థినీలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినప్పుడు గురుకుల కళాశా లా విద్యార్థినీలను తీసుకెళ్లే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకొని గురుకుల కళాశాల నుండి పరీక్షా కేంద్రాలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉచిత బస్సు ప్రయోజనం ఎందుకోస ఏర్పాటు చేశారు కనీసం విద్యార్థినీలను పరీక్షా కేంద్రాలకు చేర్చాకుండా చేర్చకుండా ఉండటం ఎవరికి ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ఉచిత బస్సు పరమార్థం ఎవరికోసం. పరీక్షా సమయాల్లో విద్యార్థినీలకు ఆర్టీసీ ఉచిత బస్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వం వైఫల్యమా లేక ఆర్టీసీ వైఫల్యం మా అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయోజనాల కోసం ఉపయోగపడని ఉచిత బస్సు సౌకర్యం ఎందుకని విద్యార్థినిల పేరెంట్స్ నుంచి విమర్శలు వెలుగుతుంది. ఏది ఏమైనా ప్రభుత్వం చాలా చూపి గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఆ కళాశాల నుండి పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిందని పలువురు కోరుతున్నారు. బస్సు ఏర్పాటు వల్ల అందరూ ఒకే బస్సులో ప్రయాణం చేసి అవకాశం ఉంటుందని వారి విజ్ఞప్తి చేశారు.

# వాయుపురి, యాప్రాల్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



నేరెడ్ మెట్ , మే 8: ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నేరేడ్మెట్ వాయుపురిలో రూ.34 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, అలాగే యాప్రాల్‌లోని గోల్ఫ్ వైడ్ స్వర్ణాంధ్ర ఫేజ్-2 కాలనీలో రూ.33 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో రహదారి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సత్యలక్ష్మి, నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జీకే, హనుమంతరావు, జేఏసీ వెంకన్న, చిందం శ్రీనివాస్, ధార శ్రీనివాస్ రెడ్డి, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, రమేష్, రాజేష్ గౌడ్, నవీన్ రాజ్, ఫరీద్, బాలకృష్ణ, అవినాష్, ఉమేష్, సంపత్ యాదవ్, సాయి సాగర్, విజయ్, గంగాధర్, కుమార్, ప్రమీలతో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# దివ్యాంగులతో కలిసి మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**మూడు చింతలపల్లిలో సేవా కార్యక్రమం.. 300 మందికి పండ్ల పంపిణీ**



శామీర్‌పేట్, మే 8 : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగన్‌గూడలో ఉన్న హోమ్ ఫర్ ది డిసేబుల్డ్‌లో శుక్రవారం సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హోమ్ ఫర్ ది డిసేబుల్డ్‌లోని చిన్నారులు, దివ్యాంగులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన కేక్‌ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అక్కడున్న సుమారు 300 మందికి పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎన్ఎస్‌యూఐ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో బలమైన స్వరాన్ని వినిపించారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఉద్యమనేతగా నిలిచారని పేర్కొన్నారు.ప్రజాహితం కోసం నిరంతరం కృషి చేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గం, హైదరాబాద్ జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ఆయన నాయకత్వం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదినాలను ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విష్ణు, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి లత, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రాంచెందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వారెడ్డి, దామోదర రెడ్డి, వెంకట రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, భూపాల్, రాజిరెడ్డి, మహేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శామీర్‌పేట్, మే 8: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, అలియాబాద్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శామీర్‌పేట్, మే 8: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, అలియాబాద్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## నామినేటెడ్ పోస్టుల భర్తీలో పారదర్శకత

**– ఖమ్మం జిల్లాలో సమ న్యాయం**

**పాటించిన మంత్రులు భట్టి , తుమ్మల , పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కాంగ్రెస్ పార్టీలో త్రిమూర్తులుగా వెలుగుతున్న మంత్రులు భట్టి విక్రమార్క మల్లు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ తమ అనుచర గణానికి నామినేట్ పదవులను పెంచడంలో సఫలీకృతులయ్యారు. వారు ఏ సామాజిక వర్గానికి చెందిన వారు పక్కన పెడితే వాళ్ళ అనుచరుగనానికి పార్టీ నమ్ముకున్న వారు ఏ పార్టీలోకి వెళితే ఆ పార్టీలోకి అనుచరిస్తూ నాయకుడికి అండగా నిలిచిన కార్యకర్తలను నాయకులను అనునిత్యం వారి వెంట కార్యక్రమాలు పాల్గొని వారికి ఈ పదవులు దిక్కే విధంగా కృషి చేశారని చెప్పవచ్చు. ఎన్నో ఏళ్లుగా పార్టీలు మారకుండా ఎన్నో వడుతోడుకులను ఎదుర్కొని నిలబడ్డ నాయకులకు కొందరికి పదవులు దక్కాయని చెప్పవచ్చు. ఇప్పుడు పదవులు దక్కని వారు ఏదో రూపంలో గతంలో కార్పొరేటర్ గా వారి వారి వర్గాల వారీగా పదవులు అనుభవించారు. రాజకీయాల్లో అందరికీ పదవులు దక్కాలంటే సాధ్యం కాని అంశం. ఈ త్రిమూర్తుల ఆధిపత్యం ఎందరో బలవుతున్నారు. నామినేట్ పదవుల విషయంలోనే తారతమ్యాలు పరిశీలిస్తే రానున్న నగర కార్పొరేషన్ ఎన్నికల విషయంలో కార్పొరేటర్ పదవులు విషయాల్లో కూడా వారి వారి వర్గాలకు ఇప్పించుకునే విషయంలో పోటీ ఏర్పడవచ్చు. రిజర్వేషన్లు ఉన్న జనరల్ స్థానాలు ఉన్న వారి వారి అనుచరులకు ఇప్పించుకునే విషయంలో పోటీ తత్వం ఏర్పడవచ్చు. నామి నేటేడ్ పదవులు దక్కని వారు కార్పొరేటర్ పదవులు ఇస్తారని వస్తాయని ఆశావాదులుగా ఎదురు తెన్నులుగా చూసే నాయకులు సైతం ఉన్నారు. రానున్న కార్పొరేట్ ఎన్నికలలో వారి వారి వర్గాల వారికి సీట్లు ఇప్పించే విషయంలో పోటీ తత్వం ఏర్పడవచ్చు. ఐకృత రాగంతో ముందుకు సాగితేనే కార్పొరేషన్ ను దక్కించుకునే అవకాశం ఉంది. దీనికి కాలమే సమాధానం చెబుతుంది వెయిట్ అండ్ సి మరి.

## చలివేంద్రం ఏర్పాటు తో చెత్తకి చెక్ పెట్టిన బలరాం యాదవ్




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ హనుమాన్ గుడి దగ్గర రోడ్డుపై విపరీతంగా చెత్త వేస్తున్నారు. దాని ద్వారా దుర్వాసన తో దోమలు వ్యాపించి విషజ్వరాల పాలై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిహెచ్ఎంసి సిబ్బంది పలుమార్లు చెప్పిన చెత్త అదే ప్రదేశంలో వేస్తున్నారు. అందుకు పరిష్కారంగా శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం యాదవ్ ఆలోచించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి చెత్త కి చెక్ పెట్టారు. వేసవి కాలం సమయంలో ప్రజల దాహాన్ని తీరుస్తూ మరియు చెత్త వేయకుండా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేసినందుకు స్థానిక ప్రజలు బలరాం యాదవ్ ఆలోచన పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## ‘ మాస్టర్ మైండ్స్’ లో ఉపాధి అవకాశాలు


**– సంస్థ డిన్ సిహెచ్ విజయ్ చందర్ వెల్లడి**




ఖమ్మం ఎడ్యుకేషన్, నేటి శుభోదయం :::రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన నగరాల్లో ఉన్న తమ మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయని విద్యావంతులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డిన్ డాక్టర్ సిహెచ్ విజయ్ చందర్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలను మాస్టర్ మైండ్స్ బృందం సందర్శించారు. తొలుత డీన్ విజయ్ చందర్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి గోపికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో అగ్రగామి గా నిలిచిన తమ మాస్టర్ మైండ్స్ లో బోధన చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, మాథ్స్, సైన్స్ విభాగాల్లో బోధించేందుకు అర్హులైన వారిని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. పిజి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తమ విద్యాసంస్థల్లో రెగ్యులర్ తో పాటు దూరవిద్య కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి తో పాటు పలు నగరాల్లో ఉన్న తమ విద్యాసంస్థల్లో బోధన చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆకర్షణీయమైన వేతనంతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 924873310 ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల వివరాలు ప్రిన్సిపల్ గోపిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిభ ఆధారంగా పీజీ కళాశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి మాట్లాడుతూ తమ కళాశాలలో అర్హులైన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్లేస్ మెంట్ నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ అధ్యాపకులు నరసింహారావు, పీజీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం శ్యాంబాబు, డాక్టర్ కే చలపతిరావు, డాక్టర్ టి శేఖర్, ఇంగ్లీష్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాల అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ నరసింహ నాయక్, ఏ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## హద్దులు దాటిన విశ్వమానవుడు రబీంద్రనాథ్ టాగోర్

**– ‘విజ్ఞాన్’ లో విశ్వకవి జయంతి**



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: సాహిత్యంలో ‘గీతాంజలి’ కావ్యానికి నోబుల్ బహుమతి అందుకున్న గురుదేవ్ రబీంద్రనాథ్ టాగోర్ హద్దులు దాటిన విశ్వమానవుడు అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ‘విజ్ఞాన్’ విద్యాసంస్థలో గురుదేవ్ జయంత్యోత్సవ ముగింపు సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశానికి విశిష్టవక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జాతీయగీతం జనగణమనతో దేశ స్వాతంత్ర్యఉద్యమానికి ఊపిరిఊదిన రవీంద్రుని కలం సాహితీరంగంలో అనేక పార్శ్వాలు సృశించి కవిత్వం, కథలు, నవలలు, నాటకాలు, చిత్రాలేఖనం మరియు సంగీతంలలో ఆయనను చిరంజీవిగా మార్చిందని తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విజ్ఞాన్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి తన సందేశంలో శాంతినికేతన్ స్థాపించి దాన్ని అంతర్జాతీయస్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దిన రవీంద్రుడు గొప్ప దేశభక్తుడని, జలియన్ వాలాబాగ్ దురంతానికి నిరసనగా బ్రిటిష్ వారి అత్యున్నత బిరుదు ‘నైట్ హుడ్’(సర్ )ను తిరస్కరించారని, గాంధీని మొదటిసారి ‘మహాత్మా’ అని సంబోధించింది ఆయనేనని తెలిపారు. సంపూర్ణ స్వేచ్ఛతో తలెత్తుకొని గౌరవంగా, గర్వంగా జీవించే స్వర్గం గా తన దేశాన్ని విరచించిన ‘విశ్వకవి’ అజరామరుడని, నిరంతరం స్ఫూర్తినిచ్చే సాహితీసౌరభాలు టాగోర్ ను “చిరయశస్వి” గా మార్చాయని పేర్కొన్నారు.

## ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల, ఇన్నొమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్స్ మధ్య అవగాహన ఒప్పందం




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాల మరియు హైదరాబాద్‌కు చెందిన ఇన్నోమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్ ల మధ్య శుక్రవారం విద్యార్థినుల సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు గెస్ట్ లెక్చర్స్, వర్క్‌షాప్స్, వెబినార్లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, హ్యాకథాన్లు, ఇండస్ట్రీ సెషన్స్, ఇంటర్న్‌షిప్స్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ శిక్షణ, జాబ్ డ్రైవ్స్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ, డేటా అనలిటిక్స్, డేటా ఇంజినీరింగ్, ఐటీ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్స్ తదితర ఆధునిక సాంకేతిక కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించేందుకు కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. ఇన్నొమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్స్‌తో ఈ ఒప్పందం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను పొందాలంటే కేవలం డిగ్రీ సరిపోదు. సాంకేతిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, టీమ్ వర్క్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, పరిశ్రమ అవసరాలపై స్పష్టమైన అవగాహన కూడా అవసరమని, ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థినులు ఆ అన్ని అంశాల్లో మరింత బలోపేతం అవుతారని అలాగే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా మా అధ్యాపకులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందించగలుగుతారని, ఇండస్ట్రీ -- అకాడమియా అనుసంధానం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ సంస్కృతి పెంపొందించడమే మా ముఖ్య లక్ష్యమని, మా కళాశాల ఎల్లప్పుడూ విద్యార్థినుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, ఈ అవగాహన ఒప్పందం విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని, ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా వారిని ముందుకు నడిపిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఇన్నోమేటిక్స్ రీసెర్చ్ ల్యాబ్స్ రీజినల్ హెడ్ వంశీకృష్ణ కనగాల మాట్లాడుతూ మా సంస్థ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తున్నాం . ఇప్పటివరకు మా సంస్థలో శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్‌వేర్, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించి విజయవంతంగా కొనసాగుతున్నారు. ప్రతి విద్యార్థి విజయమే మా లక్ష్యం. ముఖ్యంగా నాన్-ఐటీ విభాగాలకు చెందిన విద్యార్థులను కూడా ఐటీ రంగానికి అనుగుణంగా తీర్చిదిద్దుతూ వారికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ శిక్షణ అందిస్తున్నాము. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిని పరిశ్రమ అవసరాలకు సిద్ధం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం అని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యాంశాల పరిమితిలోనే ఉండకుండా విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు జీవిత నైపుణ్యాలను పెంపొందించే దిశగా సాగాలి. నేటి వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు గ్లోబల్ స్థాయి పోటీకి సిద్ధంగా ఉండటం అత్యంత అవసరమని, ఇండస్ట్రీ అకాడమియా భాగస్వామ్యాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారికి కొత్త అవకాశాల ద్వారాలను తెరుస్తాయని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు మా కళాశాల కట్టుబడి ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్.. సమర్థ నిర్వహణతో జిల్లా ఆదర్శంగా నిలవాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**– మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి**

**– ఎర్రుపాలెం మండలం రాజుపాలెం లో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసి, ఇందిరా మహిళా డెయిరీ పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఎర్రుపాలెం, నేటి శుభోదయ ::: లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ప్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయం, ఋణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులను వెన్నుపోటు పొడిచిన రేవంత్ సర్కార్

**– ఫీజు రియంబర్స్మెంట్ రద్దు చేసేందుకే జీవో 7.– ఫీజు రియంబర్స్మెంట్ నేరం, ప్రభుత్వాన్నిదైతే శిక్ష విద్యార్థులకా**

**– ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ప్రధాన దోషి ప్రభుత్వమే**

**– 10వేల కోట్ల ఫీజు బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వం విద్యార్థుల బోధనా రుసుమును ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని పిజు రియంబర్స్మెంట్ రద్దు చేసేందుకు తీసుకువచ్చిన జీవో నెంబర్ 7 ఉపసహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ కాసిం, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణలు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .స్థానిక శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో గిరిప్రసాద్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర సమితి సభ్యులు మనోజ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఆసరాగా నిలిచిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయాలని ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించు కోవాలని వారు డిమాండ్ చేశారు.ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను ఉచితంగా అందించే పథకాన్ని సమాధి చేసేలా విడుదల చేసిన చీకటి జీవో 7 ను ఉపసంహరించుకోవాలని వారన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ కళాశాలకు ఫీజులు పెంచింది ఇది విద్యార్థులపై భారం పడుతుందనీ ఆ మేరకు ఫీజు రియంబర్స్మెంట్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాని చెల్లింపులు విపరీతమైన ఆలస్యం చేయడం తో ప్రవేట్ విద్యా సంస్థల యాజమాన్యలు అనేక సార్లు నిరవధిక బందు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం అంటి అంటనట్టుగా వ్యవహరించడంతో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.ప్రవేట్ కళాశాలల్లో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలుచేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించేది లేదని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పదివేల కోట్ల పిజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను తక్షణమే విడుదల చేయడం తో పాటు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ యధావిధిగా కొనసాగించాలని వక్తలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, డి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ఏసు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్, ఐసా జిల్లా కార్యదర్శి జిమ్మీ అశోక్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బసిరుద్దీన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, పవన్, గోపి, శివ, చైతన్య, నరేందర్, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ నేత జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం, నేటి శుభోదయ ::: నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ, అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్, మదిహలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత, వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, జావీద్ మరణం పార్టీకి, నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా రైతు వార కార్యక్రమం

### ఆయిల్ ఫామ్ రైతులకు చెక్కుల పంపిణీ.మండల వ్యవసాయ అధికారి అనూష




ముత్తారం:నేటి శుభోదయ-08:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో రైతు వారము కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు నేల యొక్క ఆరోగ్యము,పంట మార్పిడి వల్ల కలిగే లాభాలు,అధిక ఎరువుల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు వివరించారు.అదేవిధంగా 2026 వాన కాలంలో వేయాల్సినపంట రకాల గురించి,వాటి సాగు గురించి అవగాహన కల్పించారు.ఉద్యాన శాఖ అధికారులు కూరగాయలు,పండ్లతోటల సాగు,ఆయిల్ పామ్ పంట సాగు వాటి లాభాలు వివరించారు.అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు గెలల చెక్కులను పంపిణీ చేశారు.రైతు సుధాడి సంపత్ రావుకు అత్యధికంగా 180000 చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ యాదగిరి రావు గారు,ఉపసర్పంచ్ అమ్ము రజిత,కె వి కె సైంటిస్టు నవ్య,ఏ ఈ ఓ సౌమ్య,జ్యోతి,ఆయిల్ ఫామ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అజయ్,కే డి సి సి బి బ్యాంక్ మేనేజర్,వివిధ శాఖల అధికారులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మురుగునీటితో మునిగిన టీఎస్‌హెచ్‌బీ కాలనీ

### బండ్లగూడలో పారిశుద్ధ్య సమస్యతో ప్రజల తీవ్ర ఇబ్బందులు



నాగోల్, మే 8, :(నేటి శుభోదయ)-: బండ్లగూడ టీఎస్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పారిశుద్ధ్య సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ప్రధాన మ్యాన్‌హోల్ మూసుకుపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి పొంగిపొర్లుతూ కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. నెల రోజులుగా సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.కాలనీలో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించి పరిసరాలు అస్వచ్ఛంగా మారాయి. దోమల బెడద పెరగడంతో చిన్నారులు, వృద్ధులు వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు బారినపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని, ఇళ్ల ముందు మురుగునీరు చేరడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెబుతున్నారు.రోడ్డంతా మురుగునీటితో నిండిపోవడంతో ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు తెలిపారు. పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు."గత నెల రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అధికారులు వచ్చి చూస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. మురుగునీటి దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పిల్లల ఆరోగ్యం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నాం" అని పలువురు మహిళలు వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మ్యాన్‌హోల్ సమస్యను పరిష్కరించి మురుగు కాలువలను శుభ్రపరచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని కోరుతున్నారు.

# సాంకేతిక అధికారుల కమిటీ చైర్మన్‌గా డాక్టర్ పి. రమేష్ రెడ్డి



హైదరాబాద్, మే ,8: తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘంలో వరంగల్‌కు చెందిన క్రీడా నిర్వాహకుడు డాక్టర్ పి. రమేష్ రెడ్డికి మరో కీలక బాధ్యత లభించింది. ప్రస్తుతం సంఘ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనను రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షుడు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్ ఆధ్వర్యంలో సాంకేతిక అధికారుల కమిటీ చైర్మన్‌గా నియమించారు.రాష్ట్రంలో బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణలో ఆయన చూపుతున్న నైపుణ్యం, క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు.డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక అధికారుల వ్యవస్థను మరింత పటిష్టం చేయడంతో పాటు కొత్త అంపైర్లకు శిక్షణ అందించి పోటీల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని తెలిపారు.ఆయన నియామకంపై పలువురు క్రీడా ప్రముఖులు, సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సిద్ధార్థ యాదవ్ జన్మదిన సందర్భంగా(రాగి అంబలి)పంపిణి

### -వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

### -మానవసేవ యే మాధవసేవ అంటూ కటికల

### సాయికిరణ్ యాదవ్ కుమారుడు, సిద్ధార్థ యాదవ్ జన్మదినం సందర్భంగా,(రాగి అంబలి)పంపిణి చేసిన కుటుంబ సభ్యులు కటికల శ్రీకాంత్ యాదవ్




నేటిశుభోదయ:తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర కటికల సాయికిరణ్ యాదవ్ కుమారుడు,సిద్ధార్థ యాదవ్ జన్మదినం సందర్భంగా(రాగి అంబలి)అరటి పండ్లు పంపిణి,చేసిన వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కటికల శ్రీకాంత్ యాదవ్,గోదా ఆంజనేయులు,యాదవ్,అబిలాష్ గౌడ్,రాఘవేంద్రర్ గౌడ్, విజయ్ యాదవ్,షఫీ,లింగం,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం గణనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలి.. డి సి జాకీయ సుల్తానా

### అవగాహన కల్పించేందుకు మల్కాజిగిరిలో 2కే రన్.....




నేరెడ్ మెట్ , మే 8: (ప్రభాత వార్త )ప్రజల్లో స్వయం గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)పై అవగాహన పెంపొందించేందుకు మల్కాజిగిరి సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహినట్లు డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపారు . శుక్రవారం సఫీల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్ నుంచి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాకియ సుల్తానా మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికల్లో జనాభా గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు స్వయం గణన ప్రక్రియను బాధ్యతగా తీసుకుని కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఈ గణాంకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.స్వయం గణన కార్యక్రమం ఈ నెల 26 నుంచి 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేయడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు సమాచారంలో ఖచ్చితత్వం పెరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు.

# పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలి.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే బీజేపీ బహిరంగసభను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజక వర్గం గోపన్ పల్లి లో జరిగింది.ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో 8 వేల కోట్లు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. పెట్రోలియం ఉత్పత్తుల టెర్మినల్ ప్రారంభోత్సవం, బి బి నగర్ లో ఎయిమ్స్, కాజీపేట - విజయవాడ 3 వ రైల్వే లైన్, కాజీపేట - పెద్దపల్లి బైపాస్ లైన్ , రాష్ట్రానికి 5 వందే భారత్ ట్రైన్స్ కేటాయింపు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్రానికి భరోసా బీజేపీ పార్టీ అని వారు అన్నారు.పరేడ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో మోడీ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు కావున నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని మోడీ సభను జయప్రదం చేయాలని కొరారు.జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ అలె ప్రభాకర్ రాజ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మోడీ మూడవ సారి ప్రధాని గా గెలిచి తెలంగాణకు వస్తున్న సందర్భంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గ నుండి వేల సంఖ్యలో ప్రజలు పాల్గొనేటట్లు డివిజన్, బూత్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు , మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, వివిధ డివిజన్ లకి చెందిన కార్యకర్తలు, డివిజన్ బీజేపీ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# ఆధునీకరించిన కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారభించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ఆధునీకరించిన కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.శుక్రవారం సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి... రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ )రామానుజం, ఇన్స్పెక్టర్ శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయం అవసరం

### జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ సూచనలు




మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మే 8: ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సమర్థవంతంగా అందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈటల రాజేందర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. మహిళలపై గృహహింస ఘటనల్లో బాధితులకు సహాయ కేంద్రాల ద్వారా అండగా నిలవాలని సూచించారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పది వేలకుపైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పేదలకు అత్యవసర వైద్య సేవలు అందేలా ఆరోగ్య భద్రత పథకాలను ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సమర్థంగా అమలు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు.పట్టణ హరిత వనాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, రహదారి విస్తరణ పనులకు అటవీ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి ప్రైవేటు



రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.కార్మికులకు కనీస వేతనాలు అందేలా కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని, బలహీన వర్గాలు, మహిళా సంఘాలు, విద్యార్థులకు రుణాలపై అవగాహన కల్పించి అర్హులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన రుణాలు త్వరగా అందించాలన్నారు.జిల్లా ఖనిజ నిధులను విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించాలని స్పష్టం చేశారు. చెరువుల్లో కాలుష్యం నివారించి చేపల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికీ తాగునీరు సమానంగా అందేలా చూడాలని సూచించారు.విద్యుత్ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేపట్టి అగ్నిప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అమలు చేయాలని విద్యాశాఖను కోరారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.సమావేశంలో చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, వినయ్ కృష్ణారెడ్డి, ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ ఛైర్మన్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సయ్య ఆశయాల బాటలో పయనిద్దాం

### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని. ఐలయ్య



మహబూబాబాద్, మే 8 (నేటి శుభోదయ) : ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి తుది శ్వాస వరకు ఆదర్శ విప్లవ కమ్యూనిస్టుగా జీవితం కొనసాగించిన గడ్డం నరసయ్య ఆశయాల బాటలో కమ్యూనిస్టు శ్రేణులు ముందుకు సాగాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. బయ్యారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో గడ్డం నరసయ్య గారి 19వ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఐలయ్య ప్రసంగిస్తూ కళాకారుడిగా, ప్రజా నాయకుడిగా బయ్యారం ప్రాంతంలో విప్లవోద్యమ నిర్మాణంలో గడ్డం నరసయ్య ప్రముఖ పాత్ర పోషించారని, రైతు కూలీల, ఇనపరాయి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే బయ్యారాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపటంలో వేములపల్లి వెంకటప్పయ్య గారితో పాటు గడ్డం నరసయ్య గారి కృషి కూడా మరువలేనిదని ఆయన అన్నారు. ఒక వైపు కుటుంబ భారం మోస్తూనే మరొకవైపు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చివరి శ్వాస దాకా పనిచేశారని, కమ్యూనిస్టు విలువలతో నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసి ఆదర్శప్రాయంగా నిలిచాడని ఐలయ్య అన్నారు. విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో గోదావరి లోయలో ప్రజా ప్రతిఘటన ఉద్యమ నిర్మాణం జరిగిందని, తద్వారా భూస్వామ్య, పెత్తందారీ శక్తుల పునాదులు బీటలు వారాయని, ఆ ఉద్యమంతో కలిసి నడిచి ప్రజలను ప్రతిఘటనా పోరాటాల వైపు నిలపడంలో గడ్డం నరసయ్య లాంటి అనేకమంది త్యాగధనుల కృషి ఉన్నదని ఐలయ్య అన్నారు. పెట్టుబడిదారుల, బ్రాహ్మణీయ ఫాసిస్టు శక్తుల కుట్రలను కుయుక్తులను తిప్పి కొట్టి బలమైన లౌకిక, ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలని తద్వారానే గడ్డం నరసయ్య లాంటి త్యాగధనుల ఆశయాలను నెరవేర్చినట్లు అవుతుందని గౌని ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మోకాల మురళీకృష్ణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ నాయకులు తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్, ఏపూరి వీరభద్రం, బానోత్ నర్సింహా,రామచంద్రపు మురళి, గుండెబోయిన లింగమల్లు, మెంగు భగవాన్, భూక్య రాము, సజ్జ జలంధర్, చందన బోయిన ఉపేందర్, దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ



మహబూబాబాద్, మే 8 (నేటి శుభోదయ) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో అంతర్జాతీయ తలసీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సివిల్ సర్జన్ -- ఆర్ఎంఓ డా. జగదీశ్వర్ , ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధీర్ రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసీమియా ఒక వంశపారంపర్య రక్త సంబంధిత వ్యాధి అని, రక్తం లో హీమోగ్లోబిన్ సరైన విధంగా తయారవదు అందువల్ల రక్తహీనత వస్తుంది ముందస్తు పరీక్షలు, ప్రజల్లో అవగాహన ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. యువత వివాహానికి ముందు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసీమియా బారిన పడే పిల్లల జననాన్ని తగ్గించవచ్చని సూచించారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు తలసీమియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, రక్తదాన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ నుండి ఈ రోజు వరకు 4050 గర్భిణీ స్త్రీలకు తలసీమియా హెచ్‌పిఎల్‌సి పరీక్ష నిర్వహించగా అందులో 114 మందికి మైనర్ తలసేమియా గా ఒకరికి మేజర్ తలసేమియగా నిర్ధారించడం జరిగింది. అనంతరం వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని బ్లడ్ బ్యాంక్ లో 5 గురి చే రక్త దానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలసీమియా ప్రోగ్రాం అధికారి డా. శ్రవణ్ కుమార్, డా. లక్ష్మీనారాయణ, డా. విరాజిత, డా. అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. పురుషోత్తం, ఎంపిహెచ్ఈఓలు కె.ఎల్.ఎన్. స్వామి, తోట శ్రీనివాస్, లోక్య, ఎంఎల్‌హెచ్‌పి నిఖిల్, విగ్నేష్, మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన బాంబు డిస్పోజల్ బృందం సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రతా బలగాలతో పాటు సంయుక్తంగా నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్లలో మావోయిస్టులకు సంబంధించిన 06 డంప్ లను, 05 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా విధులను నిర్వర్తించిన జిల్లా బాంబు డిస్పోజల్ బృందం సభ్యులను ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఏర్పాటు చేసినటువంటి 10 ఐ.ఇ.డి లను కనుగొని వాటిని అత్యంత చాకచక్యంగా నిర్వీర్యం చేసిన బీడీ టీం సిబ్బందిని అభినందిస్తూ క్లిష్ట పరిస్థితులలో బీడీ టీం ప్రదర్శించిన సమయస్ఫూర్తి,ధైర్యసాహసాలు ఎంతో గర్వకారణమని కొనియాడారు. సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు సూచనలు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అటవీ ప్రాంతాలలో తనిఖీలు చేసేటప్పుడు నిర్ణీత నిబంధనలను కచ్చితంగా పాటించాలని, స్వీయ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు చేశారు.నూతన ఉత్సాహంతో పనిచేస్తూ ప్రతిభ కనబరిచిన 12 మంది బీడీ టీం పోలీస్ సిబ్బందిని శుక్రవారం ఎస్పీ అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలు,రివార్డులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆపరేషన్స్ రవి, బిడి టీం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు 'ఎర్రని' భరోసా

**– 'లైట్ అప్ రెడ్'కు విశేష స్పందన**

**– ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో వెలిగిపోయిన ఖమ్మం**

**చిన్నారుల కోసం రక్తదానం చేసిన తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు మేమంతా ఉన్నామంటూ ఖమ్మం నగరం గొంతు కలిపింది. టీఎస్ సీఎస్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇచ్చిన పిలుపుతో ఖమ్మం నగరం ఎరుపు రంగు విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. 'లైట్ అప్ రెడ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో రాత్రి వేళల్లో తలసేమియా చిన్నారులకు భరోసాగా నిలిచేందుకు పలు భవనాలు ఎరుపు వెలుగులు విరజిమ్మాయి.ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో భవనాలు ఖమ్మంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం, డాక్టర్ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టీఎస్ సీఎస్ బిల్డింగ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల భవనాలు ఎరుపు రంగు విద్యుత్కాంతులతో తలసేమియా చిన్నారులకు మేము సైతం భరోసాగా నిలుస్తాం అంటూ వెలుగులు విరజిమ్మాయి.ఆత్మీయంగా వేడుకలు..ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను తలసేమియా సొసైటీలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ఆటపాట, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, 'ఖమ్మం టెడ్డి టీం' చిన్నారులతో కలిసి ఆడిపాడి వారిని అలరించారు.రక్తదానంతో స్ఫూర్తి ప్రపంచ తలసేమియా వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వీరితో పాటు 'యువం ఫౌండేషన్' సభ్యులు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు.తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా డాక్టర్ ప్రదీప్ కుమార్ తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రతి నెలా రక్తాన్ని అందిస్తూ వారికి ఆత్మబంధువుగా నిలిచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నేను కూడా ప్రతి ఏడాది రక్తదానం చేస్తానని ప్రకటించారు. ఖమ్మం నుండే మొదటి అడుగు వేసేలా ప్రభుత్వం హెచ్‌బీ ఏ2 పరీక్షలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. అతిథులు ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రెహనా బేగం, సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, ట్రెజరర్ డాక్టర్ కూరపాటి ప్రీతి మాట్లాడుతూ తలసేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సనాఉల్లా,డాక్టర్ సిద్ధార్థ్, వాలంటీర్లు నరేష్, అభిషేక్, మల్లేష్ , నజీర్, మోతిలాల్, సిరాజ్ ,సుచరిత,లక్ష్మి, సుగుణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వీయ గణన కార్యక్రమంలో పాల్గొనాలి

**నూతన మెడికల్ కాలేజ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**




మహబూబాబాద్, మే 8 (నేటి శుభోదయ) : స్వీయ గణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని జనాభా గణన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క ఐడిని పొందాలని సూచించారు, క్షేత్రస్థాయిలో ఇప్పటికే అన్ని విభాగాలలో ప్రభుత్వ ప్రైవేటు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ తదితర ఉద్యోగస్తులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని, మరింత విస్తృత ప్రచారం కల్పించడం కోసం శుక్రవారం స్వీయ జనన ప్రచార రథం జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగిందని అన్నారు, ఆడియో, వీడియో, వివిధ సామాజిక మాధ్యమాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ జన గణన పై విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు, బ్యాంకింగ్ రంగ వ్యవస్థ సామాజిక బాధ్యతగా రైతులకు అండగా ఉండేందుకు కృషి చేయాలని అందులో భాగంగానే గూడూరు మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని ప్రతి ఒక్క రైతు వారి హక్కుగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం పంట మార్పిడి విధానం, అంతర్ పంటలు పామ్ ఆయిల్, కూరగాయలు, తదితర వాణిజ్య, మిల్లెట్స్,పంటలు ద్వారా రైతులు అధిక లాభాలు పొందుతున్నారని ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి పంటలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, సేంద్రియ ఎరువుల వాడకం, నేచురల్ వ్యవసాయం, తెలియపరచాలని, అధికంగా యూరియా వాడకం వలన భూసారం దెబ్బతింటుందన్నారు, నానో యూరియా పై రైతులు అవగాహన పెంచుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం రవీంద్రబాబు, కమలాకర్, ఏ.రవి, రమేష్, విజయ్ కుమార్, గూడూరు సర్పంచ్ సునీత కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఇప్పటికే దాదాపుగా పూర్తి అయిన భవనం యొక్క పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని తెలిపారు, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, తదితర పనులు పూర్తి కావడంతో మిగిలిన చిన్న చిన్న వర్కులను తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట సిపిఓ శ్రీనివాసరావు, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, వెటర్నరీ జిల్లా అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, ఉద్యాన వన శాఖ అధికారి జి. మరియన్న, ఏ డి ఏ శ్రీనివాసరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, ఆర్ అండ్ బి ఈ ఈ, తదితరులు పాల్గొన్నారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

**జగ్గారెడ్డి కోరిక మేరకు**

**రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: 3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరుదశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డిగంగ కత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపనసదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశం లో చర్చించారు.

### ఆధునీకరణ పనులు ఇలా...

గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

### సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన

... సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యం లో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

## సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు

**– ఎస్బిఐ రీజినల్ కార్యాలయం వద్ద ఉద్యోగుల మౌన నిరసన**



ఖమ్మం, నేటి శుభోదయ :::బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ నాయకులు కె. రాంబాబు హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఎస్బిఐ ఖమ్మం రీజినల్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు మౌనం పాటించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కె. రాంబాబు మాట్లాడుతూ ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రభుత్వం ముందు 16 డిమాండ్లను ఉంచిందన్నారు. మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన మెసెంజర్ల నియమాకాలు చేపట్టడం ఆర్మ్డ్ గార్డుల నియమాకం, ఎన్పీఎస్ ఉద్యోగులకు పెన్షన్ ఫండ్ మార్చుకునే అవకాశం కల్పించడం 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులకు ఇంటర్ బదిలీలు సహా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందన్నారు. శాశ్వత ఉద్యోగాల అవుట్సోర్సింగ్ నిలిపివేయడం, తగిన సిబ్బందిని నియమించి పోవడం ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారిందని రాంబాబు తెలిపారు. అర్హులైన రిటైర్ ఉద్యోగులకు నోషనల్ స్టాగినేషన్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మే నాలుగు నుంచి వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్నామని నాలుగున బ్యాడ్జి ధరించడం, మే ఐదున భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మే ఆరున ట్విట్టర్ క్యాంపియన్ చేశామని దీనికి ఉద్యోగుల నుండి అపూర్వ స్పందన లభించిందని రాంబాబు తెలిపారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే మే 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు దేశ వ్యాప్త సమ్మెను చేపడతామని దీనిని విజయవంతం చేయాలని రాంబాబు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్‌క్లబ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి




**మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా, మే 8: మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కల్లేపల్లి రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి రవీందర్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు . జర్నలిస్టుల సమస్యలు, ప్రెస్‌క్లబ్ అభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.**

## విద్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**




మహబూబాబాద్, మే 8 (నేటి శుభోదయ) : కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారి, అన్ని మండల విద్యాశాఖ అధికారులతో కలసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్య వారోత్సవాల నిర్వహణ, విద్యాశాఖ పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల నిర్వహణ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు, 1వ రోజు ప్రారంభోత్సవాలు మైనర్ రిపేర్లు చేపట్టిన వసతుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపు ల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు, 2, రోజు పదవ తరగతి, ఇంటర్మీడియట్ రీమెడియన్ క్యాంపుల నిర్వహణ, ప్రతి సబ్జెక్టు వారీగా నిపుణుల చేత బోధనలు, హాజరు శాతం పర్యవేక్షణ పురోగతిపై సమీక్ష మధ్యాహ్న భోజనం అందించుట, ఏడిస్తాయి అధికారి చేత పర్యవేక్షణ కార్యక్రమాలు,3,వరోజు సర్పంచులతో పాఠశాల విద్యా కార్యక్రమాలపై వర్క్ షాప్, మండల స్థాయిలో కార్యక్రమాలు, డిజిటల్ ప్రచారం, 4వ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, ర్యాలీలు, తల్లిదండ్రుల సమావేశాలు, పూర్వ విద్యార్థుల సమావేశాలు, 5వ రోజు గ్రంథాలయ దినోత్సవం, పుస్తక ప్రదర్శనలు, ఉత్తమ పాఠకుల గుర్తింపు, బుక్ టాక్ కార్యక్రమాలు, పుస్తకాల పంపిణీ శిబిరాలు, 6వ రోజు కలలు హస్తకళలు సంస్కృతిక దినోత్సవ కార్యక్రమాలు, చిత్రలేఖనం, హస్తకళలు, కోలాటం, ఒగ్గు కథ, సాంప్రదాయ కళా ప్రదర్శనలు, దివ్యాంగ విద్యార్థుల కళాఖండాల ప్రదర్శన, ఉత్తమ విద్యార్థుల గుర్తింపు సన్మానం, 7వ రోజు విద్య విజయోత్సవ దినోత్సవం , విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మాన కార్యక్రమాలు, ప్రతి విభాగానికి సంబంధించి ముగ్గురు టాపర్లను పురస్కారం, ప్రజా ప్రతినిధులు అధికారులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రాధాన్యత ఇవ్వాలని, షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమాలకు సంబంధించి వీడియో ఫోటో డాక్యుమెంటరీ రెడీ చేయాలన్నారు, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం కు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై పట్టు వచ్చే విధంగా మాట్లాడాలని తద్వారా వారి భవిష్యత్తుకు కార్యచరణ ప్రణాళికా ప్రకారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, పీఎం శ్రీ పాఠశాలల లో ఉన్న విధంగా ప్రతి పాఠశాలలో క్రమశిక్షణ పట్టుదల ప్రతి సబ్జెక్టు పై నాలెడ్జ్ తో కూడిన, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అందించాలని సూచించారు, కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారుల అభిప్రాయాలను తెలుసుకుని సుదీర్ఘంగా సమావేశం నిర్వహించిన కలెక్టర్, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మదర్, విద్యాశాఖ ప్లానింగ్ ఏసీజీ విభాగాల అధికారులు శ్రీరాములు, అప్పారావు, పూర్ణచందర్, సంతోష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**– డీసీఓ భారతి హోళీకేరి**




మహబూబాబాద్, మే 8 (నేటి శుభోదయ) : రాష్ట్రంలో సెన్సస్--2027 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (డీసీఓ) భారతి హోళీకేరి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. శుక్రవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీఓ భారతి హోళీకేరి మాట్లాడుతూ సెన్సస్--2027 కార్యక్రమం దేశ ప్రణాళికా రూపకల్పనకు కీలకమైందని తెలిపారు. జనగణనకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. డేటా నమోదు సమయంలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సాంకేతిక సహాయం అవసరమైన వారికి తగిన సహకారం అందించాలని సూచించారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసి, వారికి సమగ్ర శిక్షణ అందించాలని ఆదేశించారు. సెన్సస్‌కు అవసరమైన మాన్యువల్స్, సూపర్వైజర్ కిట్స్, మ్యాప్స్ తదితర సామగ్రి పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అదనపు రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో ఐ డి ఓ సి కార్యాలయం క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సెన్సస్--2027 ఏర్పాట్లను విస్తృత స్థాయిలో చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల ఎంపిక, శిక్షణ కార్యక్రమాలు, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ తదితర అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు . అనంతరం సెన్సస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, డేటా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఆధునికతకు యాంత్రికరణ కీలకం

**ఏ డి ఏ అంజని మిశ్రా**



మంథని, మే–08, నేటి శుభోదయ:మంథని మండలం గుంజపడుగు గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల పోలాస, జగిత్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ పి. అరుణ్ కుమార్, డాక్టర్ టి. శ్రావణ్ రైతులకు ఆధునిక వ్యవసాయ యాంత్రికరణ పరికరాలపై అవగాహన కల్పించారు. భూమి సిద్ధం చేయడం నుంచి పంట కోత వరకు ఉపయోగించే మోల్డ్ బోర్డు నాగలి, డిస్క్ నాగలి, కల్టివేటర్, రోటవేటర్, డ్రోన్లు వంటి యంత్రాల వినియోగం, వాటి ప్రయోజనాలపై వివరించారు. యాంత్రికరణ ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అంజనీ మిశ్రా, మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య, గ్రామ విస్తరణ వ్యవసాయ అధికారి శివ కుమార్, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాప్రాల్‌లో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




నేరెడ్ మెట్ , మే 8:వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో యాప్రాల్‌లో బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో సేవామయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు ఉపశమనం కలిగించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు అభిమానులు పాల్గొన్నారు...

## బలపాలలో బడి బాటకు విశేష స్పందన

**– 10 మంది విద్యార్థుల చేరికకు తల్లిదండ్రుల సుముఖత**



కురవి, మే 8 (నేటి శుభోదయ) : వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న "బడి బాట" కార్యక్రమానికి బలపాల ప్రాథమిక పాఠశాలకు విశేష స్పందన లభించిందని ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను నేరుగా కలిసి, "పిల్లల్ని చేర్పించే బాధ్యత మీది -- నాణ్యమైన బోధన అందించే బాధ్యత మాది" అని ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం కల్పించగా ఊహించని స్థాయిలో స్పందన వచ్చిందన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్యతో పాటు సకల సౌకర్యాలు అందిస్తున్నామని వివరించగా, ఈరోజు 10 మంది పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల పూర్వ, ప్రస్తుత పేరెంట్స్ అయిన ఎన్. వెంకటేశ్వర్లు, ఎల్. పరుశలింగం, బిక్షం, విష్ణువర్ధన్, నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, ఉమ తదితరులు పాల్గొని, "పైసా ఖర్చు లేకుండా మా పిల్లలు ప్రభుత్వ బడిలోనే మంచి విద్యను అభ్యసిస్తున్నారు" అంటూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. తల్లిదండ్రులే ప్రభుత్వ పాఠశాలల నాణ్యతకు మంచి నిదర్శనమని, వీరిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని హెచ్ఎం సునీత పేర్కొంటూ వారికి పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. మమత, వి. జ్యోతి, టి. రామారావు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రనికి భారత ప్రధాని నరేంద్ర మోడీ రాక స్వాగతం సుస్వాగతం

**–జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పిలుపు మేరకు**

**ప్రజలు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో వెళ్లేందుకు సిద్ధం!**

**–తలకొండపల్లి మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్**








నేటిశుభోదయ :తలకొండపల్లి (మే:10) నేడు రాష్ట్రానికి విశ్వ నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ రాక ఘన స్వాగతం ఈ సందర్భంగా తలకొండపల్లి మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ మాట్లాడుతూ...

రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ సభ సికింద్రాబాద్-పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ చారిత్రాత్మక సభను దిగ్విజయం చేసేందుకు జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పిలుపు మేరకు ప్రజలు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావాల్సిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నామని ఈ నాడు గోడపై నిలచిన ఈ కమలం తెలంగాణలో ప్రతి గుండెలో నిలచి రాబోయే బీజేపీ విజయాన్ని చూస్తుంది.సాయంత్రం 4 గంటలకు పరేడ్ గ్రౌండ్,సికింద్రాబాద్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారిన.పద్మ అనిల్ ముదిరాజ్,

## జవహర్ నవోదయ క్యాంపస్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నెలకొల్పనున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణం పనుల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇప్పటివరకు చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని,విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జవహర్ నవోదయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.జోజి బాబు,డిఈఓ అశోక్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను చట్టం-2025 పై అవగాహన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులు సురేష్,శుభంసింగ్,ఐశ్వర్య తదితరులు విచ్చేసి,వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులకు అవగాహన




కల్పించారు.సరళీకృత ఆదాయపు పన్ను చట్టం-2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభ్ -2026 పేరుతో ఇక్కడ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**మత్స్య ప్రగతి,ప్రణాళికలో పాల్గొన్న కలెక్టర్,మేయర్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :అన్ని వర్గాల వారికి అభ్యున్నతి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ,విరివిగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మత్స్య ప్రగతి,ప్రణాళిక సమావేశం నిర్వహించారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,నగర మేయర్ ఉమారాణి తదితరులు విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు,అమలవుతున్న పథకాలు,ఇప్పటివరకు ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు తెలియజేశారు.మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ....మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.మత్స్యకారులకు అనువుగా జిల్లాలో పుష్కలంగా జల వనరులు,చెరువులు ఉన్నాయని ఇక్కడి నుండే చేప పిల్లల పెంపకం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని అన్నారు.మత్స్యకారులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ.5 లక్షలు ప్రమాదవశాత్తు చనిపోతే అందజేయడం జరుగుతుందని,అందుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు.మత్స్యకారులకు పింఛన్ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.అదేవిధంగా అర్సపల్లిలో మత్స్యకారుల కోసం కేటాయించిన భూమి గతంలో కబ్జాకు గురైందని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని కాపాడటం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ భూమిని పూర్తి స్థాయిలో కాపాడే విధంగా జిల్లా అధికారుల చొరవతో ప్రహరీ నిర్మాణం చేపట్టడంతో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.....ఇదివరకు మత్స్య శాఖకు సంబంధించి కార్యక్రమాలు మొక్కుబడిగా జరిగేవని,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ మత్స్య కార్మికుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు.ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని,అప్పుడే అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగల్గుతారని సూచించారు.అర్సపల్లిలో గల ఎంతో విలువైన మత్స్య కార్మిక సంఘం స్థలం కబ్జాకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించి,సీ.సీ కెమెరాలు పెట్టిస్తామని ప్రకటించారు.ఈ మేరకు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు.కాగా,ఆయా సంఘాలకు ప్రభుత్వ పరంగా కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంఘ బాధ్యులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా హితవు పలికారు.ఉత్తమ పనితీరు కనబర్చిన మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ ఆంజనేయ ప్రసాద్,మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష జరిపారు.ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17,789 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు.మొదటి సంవత్సరం పరీక్షలకు 11,425 మంది,ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6364 మంది హాజరుకానున్నారని వివరించారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని,ప్రతీరోజు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు,తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు.వార్షిక పరీక్షల తరహాలోనే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా సజావుగా,పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.ముఖ్యంగా ప్రైవేటు సెంటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.పోలీస్,ఆర్టీసీ,రెవెన్యూ,పోస్టల్,మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు.ప్రశ్నపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ,తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు.పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు.వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని,పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని,తగినంత గాలి,వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని,మూడు పరీక్ష కేంద్రాలకు కలుపుకుని ఒకటి చొప్పున 108 అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు.పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.కాగా,పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులు,ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు.కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని అన్నారు.సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్,నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాడి వ్యయం తగ్గాలి .. శాస్త్రీయంగా ముందుకు వెళ్లాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ నియోజకవర్గంలో ఘనంగా రైతు వారోత్సవం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 08 :ఈ సృష్టిలోని పశువుల్లో పరమాత్మ ఉందని.. పశువులలో కోట్లాది దేవతలు కొలువై ఉన్నారని పాడి పంటలకు రైతు ప్రగతికి పశువులు ఎంతో ముఖ్యమని అలాంటి పాడి పరిశ్రమ నిర్వహణ వ్యయం తగ్గి, శాస్త్రీయంగా రైతాంగం ముందుకు వెళ్లిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం పీర్లగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ షమీమ్ బేగం ఆధ్వర్యంలో జరిగిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాస్ రావు, జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి డాక్టర్ ఎస్ అరుణశ్రీ తదితర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం దూడలకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మేలు జాతి పశువుల కోసం ప్రభుత్వం ఎన్నో విధానాలను రూపొందించిందని ఇందులో భాగంగా సేమన్ ను కూడా పాడిన గారికి సబ్సిడీపై అందజేస్తుందని అన్నారు. మీరు రకమైన ఆవులను కలిగి పశుసంపదను అభివృద్ధి చేసి తద్వారా రైతుకు ఎంతో మేలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాడి రైతు చల్లగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాడి పరిశ్రమకు పూర్తి ప్రాధాన్యత అందిస్తున్నారని అన్నారు. రైతుల గ్రామాల వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకువస్తామని తెలిపారు. రైతు వారోత్సవాల్లో అన్నదాతలతో ప్రత్యక్షంగా అధికారులు మమేకం అయ్యి వారికి పూర్తిస్థాయిలో సూచన సలహాలు అందిస్తూ ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలలో పాడి పరిశ్రమ పూర్తి విధ్వంసం అయిందని గత ప్రభుత్వాలు పాలకులు పట్టించుకోలేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గంలో డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం కూడా లేకుండా చేశారని ఇది గత పాలకుల ఘనత అని అన్నారు. తను పాడి పరిశ్రమ గురించి పలు సందర్భాల్లో అసెంబ్లీలో ప్రస్తావించినట్లు తెలిపారు. త్వరలోనే జాయింట్ డైరెక్టర్ తదితర జిల్లా అధికారుల సమక్షంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి పశుసంవర్ధక శాఖ మరియు పశు వైద్య వ్యవహారాల అభివృద్ధికి పూర్తి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో 50 ఎకరాల భూమిని పశు వీర్య గణభివృద్ధి సంస్థ కోసం కేటాయించారని అయితే గత ప్రభుత్వం చాలీచాలని నిధులు ఇచ్చారని ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత సంస్థను ప్రారంభిస్తామని అన్నారు. దీనివల్ల నెలకు లక్ష మేలు రకమైన పశు వులను పొందవచ్చని సూచించారు.

### జిల్లాలో 30 గ్రామాల్లో ముమ్మర సేవలు

రంగారెడ్డి జిల్లాలోని 30 గ్రామాల్లో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో అనేక ప్రయోజన కార్యక్రమాలను పాడి రైతులకు ఏర్పాటు చేస్తున్నామని రంగారెడ్డి జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాసరావు, జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ ఎస్ అరుణశ్రీలు అన్నారు. ఉచిత పశువైద్య శిబిరం రైతు వారోత్సవాల సందర్భంగా వారు సభలో మాట్లాడారు. గర్భకోశ వ్యాధులు పశువుల రోగనిర్ధారణ లింగ నిర్ధారణ తదితరు అంశాలను రైతులకు కులంకుశంగా వారు వివరించారు. లింగ నిర్ధారణ సెవన్ తో ఆడదొడల అభివృద్ధి పెద్ద ఎత్తున చేసేందుకు 93 శాతం వీలుందని వివరించారు. ఆడ పశువులను అభివృద్ధి చేయడం ద్వారా పశు గణాభివృద్ధి విజయవంతం అవుతుందని అన్నారు తద్వారా పాడి రైతుకు ఎంతో లాభమని అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో లింగ నిర్ధారిత 2వేల సెమన్ లకు ఉచితంగా రైతులకు అందజేసేందుకు మూడు లక్షల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించారని కృతజ్ఞతలు తెలిపారు. రైతులను పాడి నిర్వాణలో లాభసాటిగా చూసేందుకు ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అదేవిధంగా సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ యువతను చేర్చుకొని గ్రామాల్లో ఎంతో ముఖ్యమైన సేవలు అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.



అనంతరం ముగ్గురు ఉత్తమ రైతులకు బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు షమీమ్ బేగం, చందు నాయక్, గోపాల్ రెడ్డి, తదితరులను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏడి కే విజయ్ కుమార్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల పశువైద్యాధికారి ముక్కంటి రాజు, కేశంపేట వైద్యాధికారి డాక్టర్ ఎన్ నివేదిత, డాక్టర్ బి జయసుధ, నందిగామ వైద్యులు ఎన్ వంశీకృష్ణారెడ్డి, వీఎల్ఓ శోభ ఎల్ఎస్ఏ లావణ్య, జేవివో రాజీవ్ పైలట్, జేవివో కృష్ణ, సిబ్బంది చంద్రశేఖర్, సలీం, నరసింహ, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు లక్ష్మణ్ మహేష్ రాజు కృష్ణయ్య మహేందర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సిద్దయ్య, స్థానిక నేతలు నవాజ్ గోరి, ఖాదర్ గోరి, హైదర్ గోరి, వార్డు సభ్యులు బుద్ధుల జంగయ్య, ఇమ్రాన్ గోరి, పహిల్వాన్ గోరి, గ్రామస్తులు నరసింహులు గౌడ్, ఎల్లయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## మంథని బస్ స్టాండ్ వద్ద పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

. మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



మంథని, మే-08,నేటి శుభోదయ:మంథని మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బస్ స్టాండ్ ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉండడం, బురద ఏర్పడడం వల్ల ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంథని మున్సిపల్ పాలక వర్గం తక్షణ చర్యలు చేపట్టింది. ఈ సమస్య పాలక వర్గ దృష్టికి రావడంతో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ . మనోహర్ తో కలిసి సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే డిపో మేనేజర్‌తో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం పాలక వర్గ బాధ్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక సభ్యులు యేల్లంకి వంశీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చీఫ్ విప్ దంపతులకు మాజీఎమ్మెల్యే సత్కారం



మంథని, మే-08,నేటి శుభోదయ:ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్ దంపతులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ శైలజ దంపతులు చిరు సత్కారం అందజేశారు. గురువారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మాజీ చీఫ్ విప్ దంపతులను పుట్ట మధూకర్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈ క్రమంలో మంథని పట్టణంలోని రాజగృహాకు వచ్చిన వినయ్ బాస్కర్ దంపతులు తేనేటి విందు స్వీకరించిన అనంతరం సత్కరించారు.

## ఈ నెల 10వ తేదీన “తెలంగాణ రన్ --2026”

కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి మగ్గరి శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం ఉదయం 5.30 గంటలకు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుంచి తెలంగాణ రన్ ప్రారంభం అవుతుందని,ప్రధాన మార్గాల మీదుగా కొనసాగి తిరిగి కలెక్టరేట్ మైదానంకు చేరుకుంటుందని అన్నారు.2 కిలోమీటర్లు,5 కిలోమీటర్లు,10 కిలోమీటర్ల విభాగాల్లో రేసులు నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రన్ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.ఆరోగ్యం,ఫిట్‌నెస్,పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తెలంగాణలో రన్నింగ్ సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పరుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రకృతి వైవిధ్యం,పర్యాటక ప్రదేశాలను ప్రజలకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ రన్‌లో విద్యార్థులు,యువత,ఉద్యోగులు అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ధ్వజస్తంభ,నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 08: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని జిల్లెడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట్ గ్రామంలో నిర్మించిన హనుమాన్ నూతన దేవాలయం, ధ్వజస్థంభ, నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామస్థుల ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లెడ్ చౌదరి గూడ మండల అధ్యక్షులు ఎదిర రాజు, కొందుర్గ మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, వీరన్నపేట్ సర్పంచ్ సుమలత వెంకట్ రాములు, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, ఉపసర్పంచ్ పరిగి శివకుమార్, కుక్కలి నర్సింహ్మా, అనిల్ కుమార్ గౌడ్,కావలి మల్లేష్, చెవుల బాస్కర్,గణేష్,ఎ నర్సిములు, గిరి గౌడ్, మిద్దె యాదగిరి, తాండ్ర శివకుమార్,ఎ లక్ష్మయ్య, విఠల్ నాయక్, యాదగిరి గౌడ్, కుమ్మరి హరీష్, తదితరులు ఉన్నారు..

## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.ఓ శ్రీకాంత్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలో వర్ష ప్రభావిత ప్రాంతాలైన మోర్తాడ్,భీమ్‌గల్,కమ్మర్‌పల్లి,సిరికొండ మండలాలలోని వరి కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా పరిశీలించడం జరిగింది.పరిశీలన సందర్భంగా ఎక్కడైనా వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు ఉన్నచో వాటిని వెంటనే గుర్తించి,ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగింది. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన



ఏర్పాట్లు,ధాన్యం రక్షణ చర్యలు,తరలింపు ప్రక్రియలను స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# సమన్వయంతో పనిచేయాలి

:జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్రనగర్,మే8(నేటి శుభోదయ):ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పీరం చెరువు ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. చెరువు పరిసర ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా ఇళ్ల సముదాయాలలో అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు సదుపాయాల కోసం సంబంధిత అధికారులు సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని ఎస్ ఈ, ఏ ఈ, డి ఈఈ లకు సూచించారు. ఎప్పటికప్పుడు జోనల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్, యూబిడి మేనేజర్ వెంకటేష్, డిఈ ఎస్డబ్ల్యూఎం అభిషేక్, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరులో ఉత్సాహంగా భారత జనగణన-2027 అవగాహన కార్యక్రమం

మీ వివరాలు నమోదు చేసుకోండి - దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి:వీ=ా ముంతాజ్ బేగం.జనగణనతోనే దేశ ప్రగతి సాధ్యం: కొత్తూరు సిఐ నర్సయ్య

దేశ భవిషత్తు కోసం జనగణన విజయవంతం చేద్దాం: కాంగ్రెస్ నేత సుదర్శన్ గౌడ్.




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 08 :దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రక్రియ అయిన “భారత జనగణన 2027” (జనాభా లెక్కలు) పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో యమ్ ఆర్ ఓ ముంతాజ్ బేగం,కొత్తూరు సిఐ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జందగూడెం సుదర్శన్ గౌడ్ పాల్గొని జనగణన పోస్టర్‌ను ఆవిష్కరించి మున్సిపాలిటీ లోని ప్రధాన కూడలిలో తిరుగుతూ భారత జనగణన 2027 గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా యం ఆర్ ఓ ముంతాజ్ బేగం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలన్నా, మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్నా ఖచ్చితమైన జనాభా లెక్కలు అవసరమని పేర్కొన్నారు. అనంతరం సిఐ నర్సయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ జనగణనలో విద్య, వైద్యం, మరియు గ్రామీణ ప్రగతికి సంబంధించిన అంశాలు ముడిపడి ఉన్నాయని, దీని ద్వారా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కమ్మరి జనార్ధన్ చారి, కర్రోళ్ళ సురేందర్,మ్యాధర్ శ్రీను, చిలకమర్రి నర్సింహ,ఎర్రవెల్లి వేణుగోపాల్ చారి, చింతకింది సాయి తేజేశ్వర్ , నరసింహ, సుమన్ తో పాటు ఆశావర్కర్లు అలాగే కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు మరియు మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చేతిలో అవగాహన బ్యానర్లు ధరించి వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ “గర్వంగా చెప్పండి - నా గణన దేశం యొక్క బలం” అనే నినాదంతో ప్రజలను చైతన్యపరిచారు. జనాభా గణన విజయవంతం చేయడం ద్వారా మెరుగైన సౌకర్యాలు పొందే అవకాశం ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మెరుగైన రవాణా సౌకర్యాలకు కృషి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,మే 8(నేటి శుభోదయ):ప్రజలకు మౌలికవసతుల కల్పన మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించే దిశగా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలోని శంషాబాద్ సర్కిల్ 18లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.597.44 లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వార్డు నెంబర్ 119,కొత్వాల్ గూడా లోని సహస్ర శ్రీనివాస ఎంక్లేవ్,శంషాబాద్ డివిజన్లోని గండిగూడ,ఆటోనగర్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పునాది రాయి వేశారు.నియోజకవర్గ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇస్తూ పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ,ఎస్ సి కిష్టప్ప,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక నాయకులు ఆర్.గణేష్ గుప్తా,వెంకటేష్ గౌడ్, గోపాల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ కి సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ సిరికొండ:రాష్ట్ర కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడిన మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ కి సిరికొండ మండల గౌడ యూత్ అధ్యక్షుడు కోరేపు శ్రీకాంత్ గౌడ్,మండల గౌడ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కిషోర్ గౌడ్ సన్మానించి మండల గౌడ యువజన సంఘం తరుపున అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మండలంలోని గౌడ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందచేయాలని కోరడం జరిగింది.

## ఉపాధి హామీ కూలీలకు కూల్డ్రింక్స్ పంచిన సర్పంచ్ అనిత శ్రీనివాస్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :డొంకేశ్వర్ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలకు కూల్డ్రింక్స్ పంచిన సర్పంచ్ అనిత శ్రీనివాస్,ఉపసర్పంచ్ దడిగే సాయన్న,వార్డు సభ్యులు సాయినాథ్,వినయ్,శేఖర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శేఖర్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ రాము.అలాగే ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు మంచినీరు,ఓ ఆర్ ఎస్,టెంటు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## నకిలీ యజమానుల అవతారమెత్తి రూ. 16 లక్షల మోసం

: ఇద్దరు నిందితుల అరెస్ట్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 08 :నిర్మాణంలో ఉన్న భవనాలకు తామే యజమానులమని నమ్మించి, రెడీమిక్స్ కాంక్రీట్ సరఫరాదారులను బురిడీ కొట్టిస్తున్న ఇద్దరు నిందితులను కొత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి నగదుతో పాటు కారు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన చిల్లా సూర్య ప్రతాప్ రెడ్డి రెడీమిక్స్ కాంక్రీట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. మే 2వ తేదీన కమ్మరి రమేష్ (అలియాస్ విశాల్) అనే వ్యక్తి సూర్య ప్రతాప్ రెడ్డిని సంప్రదించి, కొత్తూరులో తనకు ఓ భవనం ఉందని, దానికి కాంక్రీట్ కావాలని కోరాడు. తాను ఆ భవన యజమానినని నమ్మించిన విశాల్, రూ. 50,000 అడ్వాన్స్ చెల్లించి కాంక్రీట్ ఆర్డర్ ఇచ్చాడు. మిగిలిన రూ. 4,23,500 పని పూర్తయ్యాక ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు.తీరా పని పూర్తయ్యాక, డబ్బులు అడగగా బ్యాంకు ద్వారా బదిలీ చేస్తానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. అనుమానం వచ్చిన బాధితుడు భవనం వద్దకు వెళ్లి విచారించగా, విశాల్ ఆ భవన యజమాని కాదని, అసలు యజమాని నుండి విశాల్ అప్పటికే కాంక్రీట్ పనికి సంబంధించిన పూర్తి డబ్బును వసూలు చేసుకున్నాడని తెలిసి నిర్ఘాంతపోయాడు.నిందితులు కమ్మరి రమేష్ (ఏ1) మరియు వేముల ప్రేమ్ కుమార్ (ఏ2) కలిసి పథకం ప్రకారం కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లను గుర్తించేవారు. తామే యజమానులమని అబద్ధం చెప్పి రెడీమిక్స్ సరఫరాదారులను సంప్రదించేవారు. అడ్వాన్స్ ఇచ్చి కాంక్రీట్ వేయించేవారు. అనంతరం అసలు యజమానుల నుండి డబ్బులు వసూలు చేసుకుని, సరఫరాదారులకు మాత్రం చెల్లించకుండా పరారయ్యేవారు.ఇదే తరహాలో వీరు చేవెళ్ల, గజ్వేల్, చాంద్రాయణగుట్ట, గచ్చిబౌలి ప్రాంతాల్లో సుమారు రూ. 16,50,000 వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.మే 8వ తేదీన ఇన్ముల్నర్వ గ్రామంలో మరో మోసానికి రెడీ అవుతుండగా, కొత్తూరు పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుండి రూ.2,39,500 నగదుఎర్టిగా కారు (టీజీ-29-+-6888) ఒక ఐఫోన్ సహా మొత్తం 4 స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కొత్తూరు ఇన్‌స్పెక్టర్ జి. నర్సయ్య మరియు సిబ్బంది ఈ కేసును ఛేదించారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీహెచ్. శిరీష) అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- సిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులపై అధికారులకు దిశానిర్దేశం.- మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.- మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, మధిరలోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.శుక్రవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మధిర పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఆపకుంటే అడ్డుకుంటాం ...! - పార్టీలకు అతీతంగా పోరాడుదాం

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేందర్ రెడ్డి పిలుపు-



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 08: పార్టీలకు అతీతంగా అందరం కలిసి మన ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకునేందుకు కృషి చేద్దామని సిద్ధాపూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక ఊరి సమస్య కాదని, ఈ ప్రాంత భవిష్యత్తుకు మరియు పర్యావరణానికి సంబంధించిన కీలక అంశమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే ప్రమాదకర పరిణామాలను వివరించారు. ముఖ్యంగా ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ప్రాంతం నుండి వర్షపు నీరు నేరుగా పక్కనే ఉన్న స్థానిక గొట్టె చెరువులోకి చేరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీని వల్ల అక్కడి నుండి గొలుసుకట్టు చెరువులైన కోళ్ల పడకల్, కల్వకోల్, పాలమాకుల్ చెరువులు పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కాలుష్యం కారణంగా కేవలం నీరు మాత్రమే కాకుండా, ఆ చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవనాధారం దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కోట్లాది రూపాయల విలువైన, బంగారం లాంటి భూములను చెత్తమయం చేయడం దారుణం అని తెలిపారు. జవహర్ నగర్ తరహాలో సిద్ధాపూర్ మరియు పరిసర గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకోకముందే మేల్కోవాలి అని ఆయన కోరారు. మన పొలాలు, భూగర్భ జలాలు విషతుల్యం కాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.ఈ డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా, పర్యావరణానికి నష్టం కలగని ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచులు తక్షణమే స్పందించి, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోండి

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 08 :పశువైద్యశిబిరాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వార్షికోత్సవంలో భాగంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య,గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ హాజరై పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఈ శిబిరాల్లో ఉచిత పశు వైద్యులచే ఉచిత వైద్యంతో పాటు తేలికపాటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఎదకు రాని,చూలు కట్టని పశువుల గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్ఫూర్తి మాట్లాడుతూ..జరిగిన పశువైద్య శిబిరంలో 100 గొర్రెలకు చిటిక రోగం వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఆవులు 20 పశువులకు సాధారణ చికిత్సలు,31 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు పశువులకు నట్టల నివారణ 124 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందును అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి, పశువైద్య సిబ్బంది స్వరూప్ కుమార్,రవికుమార్, గోపాల్,మిత్రులు రాజకుమార్, బుచ్చిలింగం,పాడి రైతులు మామిడి సురేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, జంగయ్య,కమ్మరి పోచయ్య,గణేష్ రెడ్డి,గొర్రెల పెంపక దారులు వన్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :శుక్రవారం నందిపేట్ మండల కేంద్రంలో గ్రామ పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రధాన కూడలిలా వద్దా చెత్త డ్రమ్ములను ఏర్పాటు చేయడం జరిగిందని,గ్రామస్తులు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చెత్త డ్రమ్ములలోనే వేయాలని ప్రజలకు సర్పంచ్ ఎర్రం సిలెండర్ లింగం సూచించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నందిపేట్ ఉప సర్పంచ్ రామ్‌చందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్,వార్డు సభ్యులు గంగాధర్,చింత శ్రీనివాస్,అన్వేష్ గౌడ్,పెట్ల శ్రీనివాస్,రవి,భాస్కర్,చేపూరు వినిత్,సెంట్రింగ్ గంగన్న తదితరు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి


**అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షుడు ముకుందం**



మంథని, మే-08, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని నుంచి అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారానికై హైదరాబాద్ కమిషనర్ కళాశాల విద్య (సీసీఈ) కు వెళ్లడం జరిగింది. సీసీఈ లో జెడి రాజేందర్ సింగ్ ను కలిసి సమస్యలను వివరించడం జరిగింది. అయన సమస్యలను విని సానుకూలంగా స్పందించడం జరిగింది. రాజేందర్ సింగ్ డిగ్రీ అడ్మిషన్ల గురించి అతిథి అధ్యాపకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లు జరుగుతున్న తీరును తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అతిథి ఆధ్యాపక సంఘం అధ్యక్షుడు ముకుందం, సభ్యులు నరేష్, రామకృష్ణ, అంజయ్య, దుర్గం కృష్ణ, ఫర్జానా పాల్గొన్నారు.

## బజారు భాషను వాడుతున్న కేటీఆర్

**ఆ భాషను సమర్థించి పరువు తీసుకోకు ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లాకు సంబంధించినటువంటి మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి నిన్న మాట్లాడుతూ మా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలు పిసిసి అధ్యక్షునికి సవాల్ విసిరుతున్న నువ్వు నిజామాబాద్ కి రా మీరు రుణమాఫీ చేసిన బోనస్ ఇచ్చిన రైతులకు చేయాల్సిన మేలు ఏం చేసినా నేను రాజకీయ సన్యాసం చేయడానికి సిద్ధంగా ఉన్నానని మాట ఏదైతే ఉందొ ప్రశాంత్ రెడ్డి మాట్లాడింది ప్రశాంత్ రెడ్డి మీకు ఇంతకు ముందే చెప్పాము ఇలానే ఆవశంలో మాట్లాడుతారు మరి కూర్చొని చర్చిద్దాం అంటే ముందుకు రావు మా పిసిసి అధ్యక్షునికి ఇచ్చిన సవాళ్లను మేము స్వీకరిస్తున్నాం మీరు డేటు టైమ్స్ ఫిక్స్ చేయండి మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం.మీరు చెప్పిన మాటలకి మా పిసిసి ప్రెసిడెంట్ వరకు ఎందుకు ఈ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్గా మాట్లాడడానికి నేను ఎప్పుడు సిద్ధంగా ఉన్నాను.ముఖ్యంగా మీరు మాట్లాడిన మాటల్లో మా ప్రభుత్వం మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అవాస్తవమా,200 యూనిట్ల కరెంటు బిల్లు ఇస్తున్నాం అది అవాస్తవమా,రైతులకి 21 కోట్ల రుణమాఫీ చేశాం అది అవాస్తవమా,ఖరీఫ్ లో గత రెండు సీజన్లుగా బోనస్ ఇస్తున్న మాట అవాస్తవమా,ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న మాట అవాస్తవమా,మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్న మాట అవాస్తవమా ఇన్ని పనులు చేస్తున్నప్పుడు ఇవి కనిపించకుండా ఇంకా మీరు పిచ్చి ప్రేలాపన చేస్తూ ఉంటే మిమ్మల్ని చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు కచ్చితంగా నువ్వు నిజాయితీగా నీకు నిబద్ధత ఉంటే మీ బాస్ కెసిఆర్ ఇచ్చినటువంటి హామీలు 10 సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు అప్పుడే మీరు రాజకీయ సన్యాసం తీసుకోవాలి.దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు అప్పుడే మీరు రాజకీయ సన్యాసం తీసుకోవాలి,ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ఇవ్వలేదు దానికి రాజకీయం సన్యాసం తీసుకోవాలి,ఇప్పటికీ 20 సార్లు రాజకీయ సన్యాసం తీసుకోవాలి మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టిన కూడా ఇంకా పిచ్చివాళ్ళల మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతుంటే దానికి అంతర్గతంగా కరెక్టు కాదని చెప్పడం పోయి,మీరు సమర్థిస్తూ మాట్లాడుతుంటే ఆయనతో పాటు మీకు కూడా పిచ్చెక్కిందని మేము అనుకోవాలో అనుకోకూడదు మీరు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి.మీరు ఇచ్చిన హామీలపైన మేము ఇచ్చిన హామీలపైన చర్చరించడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నాం.మహేష్ కుమార్ కి వేసిన సవాలు కాంగ్రెస్ పార్టీ తరపున మేము స్వీకరిస్తున్నాం ఈ జిల్లాలో ఎప్పుడైనా ఎలాంటి చర్చకైనా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం అని ఆయన అన్నారు.

# మానవత్వం, క్రమశిక్షణ లే వ్యక్తి కి ప్రధానం

**విద్యార్థిగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనే ఆ విలువలు నేర్చుకున్నా రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల కాలేజీ డేలో హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ తిరుమల దేవి వ్యాఖ్య.విశ్వవిద్యాలయాలు విజ్ఞాన,పరివర్తన కేంద్రాలు:వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య.**



రాజేంద్రనగర్,మే8(నేటిశుభోదయ):ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల 80వ కాలేజీ దే ఉత్సవాలు ఈరోజు రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి.రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీమతి జస్టిస్ తిరుమలాదేవి ఈద ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయి విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.తాను 40 ఏళ్ల క్రితం కమ్యూనిటీ సైన్స్ బీ ఎస్ సీ,ఎం ఎస్ సీ కోర్సు లు ఈ విశ్వవిద్యాలయంలోనే చదివానన్నారు.క్రమశిక్షణ, విలువలు ఈ సంస్థ నుంచే నేర్చుకున్నానని..తాను ఇప్పుడు ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా ఈ విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న మంచి అంశాలే తనను నడిపిస్తున్నాయని తిరుమలా దేవి వివరించారు. పౌష్టికాహారంవంటలు, టెక్స్ టైల్స్ వంటి కీలక సబ్జెక్ట్ లు తాము ఆనాడు హోమ్ సైన్స్ కోర్సు లో చదివామని వివరించారు.నేడు ప్రతి ఒక్కరూ శారీరక సౌష్టవం గురించి మాట్లాడుతున్న తరుణాన ఆ కోర్సు ఎంత ఉపయుక్తంగా ఉంటుందో ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.విశ్వ విద్యాలయంలో వృద్ధులకి వెల్ నెస్ సెంటర్ ప్రారంభించడం వంటి అనేక మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు ఉప కులపతి అల్దాస్ జానయ్యని జస్టిస్ తిరుమలాదేవి అభినందించారు.మొబైల్ కారణంగా ప్రపంచమే మనిషి చేతిలో ఉంటున్న ఈ కాలంలో మానవత్వం,క్రమ శిక్షణ లు కలిగి సమాజంలో మంచి మనుషులుగా గుర్తింపు పొందాలని జస్టిస్ తిరుమలాదేవి విద్యార్థులకి సూచించారు.ముగ్గురు ప్రధాన మంత్రులు,ఒక ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం అయిన ఈ విశ్వవిద్యాలయం అనేక రంగాలకి ఎందరో ప్రముఖులని ఆందించిందని అల్దాస్ జానయ్య అన్నారు.ఈ విశ్వ విద్యాలయం విద్యార్థినైన తాను ఉపకులపతి బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టానని వివరించారు.వాటిలో కొన్ని కఠినంగా అనిపించినా విద్యార్థుల బాగు కోసమే ఆ నిర్ణయాలు తీసుకున్నామని, విద్యార్థులు అది అర్థం చేసుకోవాలని జానయ్య అన్నారు.విశ్వ విద్యాలయాలు విజ్ఞాన,పరివర్తన,సంస్కరణ కేంద్రాలని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైననే ఉందని అభిప్రాయపడ్డారు.

ఎవరి జీవితానికి వారే బాధ్యులని సవాళ్ళని సానుకూల దృక్పధంతో స్వీకరించి ముందుకెళ్ళాలని సూచించారు.కరెంట్ లేని ఊరిలో పదవ తరగతి వరకూ చదువుకుని పట్టుదల తో అంచె అంచెలుగా తాను నేడు ఈ స్థానానికి చేరుకున్నానని వివరించారు.సాకులు చూపడం మాని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో చేరే ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఏడాది లోగా తెలుగు నేర్చుకోవాలి అని, ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది అని అల్దాస్ జానయ్య వివరించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి కళాశాల ప్రగతి నివేదిక ని సమర్పించారు.బీ ఎస్ సీ పూర్తి చేసిన కొందరు విద్యార్థులు తమ కళాశాల అనుభవాలని వివరించారు.ఈ సందర్భంగా కాలేజీ మ్యాగజైన్ సీడీని అతిథులు విడుదల చేశారు.వివిధ పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సీ. హెచ్. వేణుగోపాల రెడ్డి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె. బి. ఈశ్వరి,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి,కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జి డాక్టర్ వి. రామ్ రెడ్డి,బోధన, బోధనేతరసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ ఆరురారోగ్యాలతో ఉండాలని హారతి కార్యక్రమం:గడీల పద్మావతి



రాజేంద్ర నగర్, మే 08(నేటి శుభోదయ):శుక్రవారం ఉదయం 10గంటలకు భారతీయ జనతా పార్టీ రాజేంద్ర నగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి ఆధ్వర్యంలో శివరాంపల్లి విజయానంద్ గార్డెన్ దగ్గర శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో హారతి కార్యక్రమం జరిగింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని అయిన తర్వాత మే 10వ తేదీన ఆదివారం సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ మొదటిసారి భారీ బహిరంగ సభ జరుగుతున్న నేపథ్యంలో సభ విజయవంతం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయుధారోగ్యాలతో క్షేమంగా ఉండాలని హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ ఇన్చార్జ్ వై. శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,హరికిషన్, సరితా రెడ్డి,కృష్ణవేణి, మాధవి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## వాల్ పెయింటింగ్ వేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 08 నేటి శుభోదయ :సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఈనెల 10న జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.నగరంలోని మిర్చి కంపౌండ్ రోడ్లో శుక్రవారం వాల్ పెయింటింగ్ వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణలోసుమారు 8 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు.10న సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభకు ఇందూరు జిల్లా,నగర వాసులు భారీగా తరలిరావాలన్నారు.దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మోడీకి ఘనంగా ఆహ్వానం పలకాలన్నారు.మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు.పశ్చిమ బెంగాల్ లో విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా బీజేపీ కి మరింత ఆదరణ పెరింగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లెందుల ప్రభాకర్,దాంపల్లి మురళీ,బంటు ప్రవీణ్,కైరంకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.




## అధికార అండతో అక్రమ నిర్మాణం..!



మహబూబాబాద్/సీరోలు, మే 8 (నేటి శుభోదయ) : మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల పరిధిలోని కొత్తూరు(సి) గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఓ ఇంటి నిర్మాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కందికొండ స్టేజి సమీపంలో ఓ కాంగ్రెస్ నాయకుడు అధికార పార్టీ అండతో నిబంధనలను అతిక్రమించి భవన నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అసలేం జరిగిందంటే..,సదరు నాయకుడు కేవలం గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు (జిం1)కు మాత్రమే అనుమతులు పొంది, ప్రస్తుతం రెండవ అంతస్తు (జిం2) నిర్మాణాన్ని కూడా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం అదనపు అంతస్తులకు అనుమతి తీసుకోవాల్సి ఉండగా, అధికార బలంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత గల అధికార పార్టీ నాయకుడే ఇలా అక్రమాలకు పాల్పడటంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పొంతన లేని సమాధానాలు :ఈ అక్రమ నిర్మాణంపై కొత్తూరు(సి) ప్రస్తుత గ్రామ పంచాయతీ కార్యదర్శి పాషాను వివరణ కోరగా, ఈ భవనానికి గత కార్యదర్శి హయాంలోనే అనుమతులు ఇచ్చారని, పూర్తి వివరాలు వారికే తెలుస్తాయని సమాధానమిచ్చారు. అయితే, గత కార్యదర్శి అశోక్‌ను వివరణ కోరగా అసలు విషయం బయటపడింది. తాను కేవలం జిం1 కు మాత్రమే అనుమతి ఇచ్చానని, జిం2 కు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు.ప్రజా ప్రతినిధుల మౌనం.., అధికారుల నిర్లక్ష్యం కళ్ళ ముందే అక్రమ నిర్మాణం జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనంపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## విజయ్‌కు గుడ్‌న్యూస్ - ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్



తమిళనాడు, నేటి శుభోదయ ::: టీవీకే పార్టీకి గుడ్ న్యూస్ అందింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 118 ఎమ్మెల్యేల మెజార్టీ లభించింది. ఇప్పటికే విజయ్ కు 112 మంది ఎమ్మెల్యేల బలం ఉండగామరో ఆరుగురు ఎమ్మెల్యేలు సపోర్ట్ కావాలి. దీంతో తాజాగా వామపక్ష పార్టీలు, వీసీకే పార్టీ విజయ్ కు మద్దతిచ్చాయి. సీపీఐ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, సీపీఎం నుంచి ఇద్దరు, అలాగే వీసీకే నుంచి గెలిచిన మరో ఇద్దరు ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. దీంతో టీవీకే ఎమ్మెల్యేల బలం 118 కి చేరింది.అయితే సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజాకు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఫోన్ చేశారు. టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే వీసీకే అధినేతకు ఆయన కాల్ చేసి విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే టీవీకేకు కాంగ్రెస్ మద్దతివ్వగా.. తాజాగా సిపిఐ, సిపిఎం,విసికే సపోర్ట్ తో ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. దీంతో సాయంత్రం 4.30 గంటలకు విజయ్ మరోసారి గవర్నర్ ను కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు పర్మిషన్ ఇవ్వాలని కోరనున్నారు. దీంతో విజయ్ నేడు (శనివారం) సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ప్రచారం నడుస్తోంది.

## నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారుశుక్రవారం మధిర నియోజకవర్గం వర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురం లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరిగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు పోటీ ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఉత్తమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని నిర్మాణంలో పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దారు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మగ్బూల్ కు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ 23వ డివిజన్ కార్పొరేటర్, బిఆర్ ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మగ్బుల్ కార్పొరేటర్ పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 42 డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ మహబూబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మగ్బుల్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పగడాల నాగరాజు, మాజీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్, బిఆర్ యుటి జిల్లా నాయకులు మహమ్మద్ పాషా ఆఫీస్ జవ్వాద్ మాట్లాడుతూ మగ్బుల్ తన పదవీకాలంలో డివిజన్ అభివృద్ధికి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి కూడా ఆయన చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ఇదే నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 42 డివిజన్ యూత్ నాయకులు చోటు, 42 డివిజన్ ఇంచార్జ్ అబ్దుల్ ముజాహిద్, మహమ్మద్ నయీమ్, సెక్రటరీ గురుమూర్తి, లింగం రాజ్, నరేష్, మహమ్మద్ ముజఫర్,మహమ్మద్ రుమాన్,మహమ్మద్ సజీద్ అక్బర్,ఎస్కే ఆసిఫ్ పాషా,ఎస్కే జావీద్,మహమ్మద్ అఖ్మల్,ఎస్కే అబ్బాస్,మహమ్మద్ సద్దు,మహమ్మద్ ముజాహిద్ పాల్గొని షేక్ మగ్బుల్ ని ఘనంగా సన్మానించారు...

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు

## సీనియర్ మాల మహానాడు నాయకులకు కేటాయించాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్ సి కార్పోరేషన్ ఛైర్మన్ పదవులను మాల మహానాడు నాయకులకు ఇవ్వాలని కోరారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు ఖమ్మంలో ఏర్పాటు చేసిన మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు మాల మహానాడు 30 సంవత్సరాల సీనియర్ నాయకులకు కేటాయించాలని ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక మాల మాదిగలను విడదీసి ఎస్సీ వర్గీకరణ చేశారు. ఎస్సీ వర్గీకరణ వలన మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది. ప్రభుత్వం మాదిగలకు లబ్ది చేకూర్చే విధంగా తెలంగాణ గవర్నమెంట్ చేస్తుందని తెలంగాణ రాష్ట్రానికి ఏర్పడినంక ఎవరెవరు ఎంత తిన్నారు ఎవరెవరు ఎంత లబ్ధి పొందారు దాని మీద లెక్కలు తీయాలని ఎస్సీ కార్పొరేషన్ నిధులు మొత్తం మాదిగ కులస్తులు లబ్ధి పొందారని అదేవిధంగా దళిత బందు మూడెకరాల భూమి ఎస్సీ కార్పొరేషన్ నిధులు గురుకుల ఉద్యోగాలు అన్ని మాదిగ కులస్తులు లబ్ధి పొందారని తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో మాల కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా దాసరి శ్రీను ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి ఎస్సీ కార్పొరేషన్ పదవులు 30 సంవత్సరాల సీనియర్ మాల మహానాడు కులస్తులకు కేటాయించాలని ఖమ్మం జిల్లా నుండి దాసరి శ్రీను తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మీడియా కన్వీనర్ పాగ యోనా, మేకల రవి, తురక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్ల కూలి చార్జీల పెంపు

## - 10వ తేదీ నుండి పెరిగిన రేట్లు అమలు

**– ఖమ్మం నగర అల్ పెయింటర్స్ యూనియన్ల జేఏసీ**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలో పని చేస్తున్న పెయింటర్ల కూలి చార్జీ పెరిగినట్లు ఖమ్మం నగర పెయింటర్స్ యూనియన్ల జేఏసీ కమిటీ సభ్యులు తెలిపారు . డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ కే. విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కూలీ రేట్ల పెంపుదల నిర్ణయంపై అన్ని పెయింటింగ్ యూనియన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , బిల్డర్స్ అసోసియేషన్ సమక్షంలో చర్చలు జరిగాయని తెలిపారు . చర్చల అనంతరం గతంలో 950 రూపాయాలుగా ఉన్న కూలీని 1050 రూపాయలకు గాను , హెల్పర్ కు 750 రూపాయలకు పెంచేందుకు నిర్ణయించినట్లు తెలిపారు . పెరిగిన రేట్లు ఈ నెల పదో తేదీ ఆదివారం నుండి అమలులోకి రానున్నట్లు వారు అన్నారు . 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు . రేట్ల పెంపుదలకు సహకరించిన లేబర్ ఆఫీసర్ కు , బిల్డర్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .



## దళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం శాంతి యూత ర్యాలీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: దళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం శాంతి యూత ర్యాలీ ని క్రైస్తవులు అందరూ కలసి విజయవంతం చేశారని సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ అన్నారు . శుక్రవారం ఉదయం 7 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్ వరకు తెలంగాణ దళిత క్రైస్తవ హక్కుల సాధన కమిటీ , ఖమ్మం జిల్లాలోని ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో ఘనముగా జరిగినది . ఈ ర్యాలీ కి ముఖ్య అతిథిలు గా సిఎస్ఐ బిషప్ పద్మారావు పాల్గొని ఈ ర్యాలీ నిర్వహించడం వలన కోట్లాది మంది దళిత క్రైసవులందరకి మేలు జరుగుతుందని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు దయ చేసి దళిత క్రిస్టియన్ లకు న్యాయం చేయాలని కోరారు . బౌద్ధ మతాలకు ఎస్సీ హోదా ఇచ్చినట్లు దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఏ కులం ఏ మతం మారినా లేనిది ఒక్క ఎస్సీ కులానికి క్రిస్టియన్ మతం మారితే బీసీ - సి అని ఇవ్వడం అన్యాయం అని అన్నారు . ప్రభుత్వాలు రాజ్యాంగం లో చట్ట సవరణ చేయాలని కేజీ బాలకిషన్ కమీషన్ ను ద్వారా వెంటనే విచారించాలని 1952 ఆర్డినెన్స్ ను ఎస్సీ కులాల చట్ట సవరణ చేసి మార్పు చేయాలని కోరినారు . దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా ఇచ్చే వరకు ఆర్డినెన్స్ మార్పు చేసే వరకు పోరాటం చేస్తామని తెలిపినారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొని అందరం ఏకమై కలసి మన హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకోవాలని మాల మహానాడు వీరభద్రం , ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మరియు నందిపాటి మనోహర్ కేవీపీస్ ఖమ్మం జిల్లా నాయకులు , ఖమ్మం జిల్లా క్రైస్తవ ముఖ్య నాయకులు చల్లగుండ్ల రమేష్ బాబు , వేముల సత్యం , పి జేకర్యా , హనుమంతరావు , పి సైమన్ , నేలాల బాలస్వామి , టి మధు , లాజర్ నాయక్ , బోడా దానియేలు , టైటస్ నాయక్ , దేవిడ్ చిన్ని , కె ఎలీషా శ్రీనివాస్ , రాధాకృష్ణ , ఏర్పుల కిషోర్ , సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ విశ్వం , జాన్ సామ్యూల్ , జంగం సుధాకర్ , ఆర్.సి.యం ఫాదర్ రాజారావు , ఎల్డర్ ప్రసాద్ , హెబ్రోన్ ఎల్డర్ ప్రభాకర్ రావు , ఖమ్మం పట్టణంలోని ముఖ్య క్రైస్తవ నాయకులు కొమ్ము బాబురావు , పాల్ సంజీవ రావు , పాల్ బాలస్వామి , మధిర నియోజకవర్గ నాయకులు పి . రాజ రత్నం , ఖమ్మం నియోజక వర్గం నాయకులు జి రత్నం , ప్రభు ప్రకాష్ , పాలేరు నియోజకవర్గ సెక్రటరీ కె . సామ్యూల్ పిన్ని , కారేపల్లి మండల ప్రేమ్ సాగర్ , రూరల్ మండలం పాల్ రాజ్ , వేణు మోజెస్ , సురేష్ , అబ్రాహాము (తిరుమలాయపాలెం), జీవరత్నం , (రఘునాథ పాలెం) , అబ్రహం (బోనకల్) , త్యాగరాజు (కామేపల్లి) , కొణిజర్ల మండలం ప్రసాద్ , ఖమ్మం పట్టణ ప్రముకులు రవి కిరణ్ , పల్లా కిషోర్ , ఎం సంజీవరావు , జాకబ్ , సాల్మన్ బాబు , చిరంజీవి , ప్రశాంత్ , నియోజక వర్గం , మండలం , పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు .

## స్వచ్ఛ రథం ప్రారంభించిన జమాల్ ఖాన్



చింతూరు, నేటి శుభోదయ ::: జె కే సిటీ చైర్మన్,తెలుగుదేశం మండల అధ్యక్షులు అయిన జమాల్ ఖాన్ స్వచ్ఛరథం కార్య క్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు ప్లాస్టిక్ వ్యర్థాలు భూతలంపై పెనుభూతంగా మారి మనిషి మనుగడకు సవాలుగా మారిన నేపథ్యంలో పర్యావరణానికి రక్షణ కల్పించేందుకుగాను ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములౌతున్నారు. ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించేందుకు చేస్తున్న ప్రయత్నమే స్వచ్ఛరథం కార్యక్రమాన్ని జమాల్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థల సంయుక్త నిర్వహణలో భాగంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. నేపథ్యంలోనిత్యం నివాసాల్లో వాడే ప్లాస్టిక్ సీసాలు, కుర్చీలు ఇతర ప్లాస్టిక్ వస్తువుల వ్యర్థాలు భూమిలో చేరకుండా వాటిని సంగ్రహించి వాటి ద్వారా ఉపయోగకరమైన వస్తువులను తయారు చేయడం ఒక లక్ష్యం కాగా ప్లాస్టిక్ వ్యర్థాలకు బదులు ప్రజలకు నిత్యావసర వస్తువులను ఇచ్చి ప్లాస్టిక్ వ్యర్థాలను స్వీకరిస్తున్నారు.. దీని ద్వారా ప్రజలకు భాగస్వామ్యం కల్పించి ప్లాస్టిక్ నిర్మూలించే ఒక వినూత్నమైన కార్యక్రమానికి ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. ప్రతిరోజు ఒక్కో గ్రామాన్ని స్వచ్ఛరథం సందర్శించి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు కావలసిన దానికి బదులుగా కొన్ని నిత్యాసర వస్తువులను అందజేయడం జరుగుతుంది. దీనికిగాను స్వచ్ఛ బంధు అనే డీలర్ ను ప్రభుత్వం మండల పరిషత్ ద్వారా నియమించి నెలకు పాతిక వేల రూపాయలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సున్నం శ్రీనివాస్ దొర, కార్యదర్శి గుశీపెనపల్లి మోహన్, స్థానిక నాయకులు మాజీ మండలాధ్యక్షులు ఏంటీ జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, తుర్రం చిన్న ముత్తయ్య కూటమి నాయకులు బంగారు లక్ష్మణ్, జనసేన మేడే సతీష్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా దివాకర టిఎస్ బాధ్యతలు స్వీకరణ



ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ నందు బాధ్యతలు స్వీకరించారు.

## కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మాజీద్‌ను

## పరామర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని 42వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు షేక్ మాజీద్‌ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న మాజీద్ ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ నేరుగా ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.- ధైర్యంగా ఉండాలి చికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్న ఎంపీ మాజీద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఎంపీ వెంట కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పకడ్బందీగా నిర్వహించాలి: కోట నీలిమ



నేటి శుభోదయ :సికింద్రాబాద్ : సనత్‌నగర్ నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను పకడ్బందీగా నిర్వహించాలని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ అధికారులను కోరారు.

[illegible] రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ఎస్ఐఆర్ కేంద్రాలను సందర్శించిన ఆమె ఓటర్ మ్యాపింగ్‌పై అధికారులతో చర్చించారు. ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుజాత, ఎస్ఐఆర్ సిబ్బందితో మాట్లాడారు.ఎస్ఐఆర్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని, అర్హులందరి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను జాబితాలో సరిచూసుకుని తప్పులుంటే వెంటనే సవరించుకోవాలని, పేరు లేనివారు అవసరమైన పత్రాలతో నమోదు చేసుకోవాలని కోరారు. జాబితాలో ఖచ్చితత్వం ఉండాలని, అర్హుల పేర్లు గల్లంతు కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సనత్ నగర్ నియోజక వర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగడాల దంపతులను అభినందించిన తోడేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కార్పొరేటర్ గా పగడాల శ్రీవిద్య, నాగరాజు ల పదవీ కాలం అయిదు సంవత్సరాలు పూర్తి అయైన సందర్భంగా శుక్రవారం బిఆర్ ఎస్ ఖమ్మం నగర నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజాప్రతినిధులుగా మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

**: సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని - పార్టీ ఓయోధుడిని కోల్పోయింది.**

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని,నున్నా**



ఖమ్మం, రూరల్, నేటి శుభోదయ ::: మేడిద వీరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేడిద వీరారెడ్డి(82) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. వీరారెడ్డి మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,నున్నా నాగేశ్వరరావు సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో కూడా పార్టీకి అండగా ఉన్న వ్యక్తి వీరారెడ్డి అన్నారు. ఉద్యమంలో,జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎత్తిన ఎర్రజెండాను వీడలేదని తెలిపారు.నేటి యువత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని,నున్నా మాట్లాడుతూ వీరారెడ్డి సీపీఎం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ ఓ యోధుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు సహకారంగా ఉంటుందన్నారు.చివరి క్షణం వరకు పార్టీ అభ్యున్నతి గురించి ఆలోచించిన మహోన్నత వ్యక్తి వీరారెడ్డి అన్నారు. వీరారెడ్డి చివరి కోరికలో కూడా తన ఔన్నత్యాన్ని చూపారని,తాను మరణిస్తే మృతదేహంపై ప్రజా నాయకుడు తమ్మినేని మాత్రమే ఎర్రజెండా కప్పాలని కోరుకున్నారని ఆయన కోరిక మేరకే తమ్మినేనికి ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా ప్రత్యేకంగా వచ్చి వీరారెడ్డి మృతదేహంపై జెండా కప్పారని కార్యకర్తలకు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు,ఓ కుమార్తె ఉన్నారు. వీరారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్,వార్డు కౌన్సిలర్లు ఉరడీ హైమావతి,గూదే మల్లయ్య,సీపీఎం నాయకులు వేగినాటి విజయ్ కుమార్, నందిగామ కృష్ణ,పి.మోహన్ రావు,చావా నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,కారుమంచి గురవయ్య,అద్దంకి తిరుమలయ్య,ఏటుకూరి ప్రసాదరావు,యండపల్లి వెంకటరామయ్య, వేగినాటి వెంకటనారాయణ, పుచ్చకాయల నాగేశ్వరరావు, చామకూరి రవీందర్,తుమ్మల సురేష్,జక్కంపూడి నాగేశ్వరరావు, రెంటాల నాగేశ్వరరావు, దండుగల ఉపేందర్,కట్టెకొల రాములు,మునగాల లాల్ బాబు,మద్ది వెంకటరెడ్డి,నాగాచారి, కాసాని యాకయ్య, గౌరిశెట్టి రామ నరసయ్య,సీపీఐ జిల్లా నాయకులు లింగా వెంకట నారాయణ,బీఆర్ఎస్ నాయకులు దుంపల నాగరాజు తదితరులు ఉన్నారు.

## సీతారాములు మృతి తీరని లోటు

**– నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా ముదిరాజ్ యువ ఐక్యవేదిక సంఘ యువజన నాయకులు పిట్టల శ్రీకాంత్ రాజా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సింగరేణి గ్రామం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గంగరబోయిన సీతారాములు మృతి సంఘానికి తీరని లోటు అని ఖమ్మం జిల్లా ముదిరాజ్ యువ ఐక్యవేదిక సంఘ యువజన నాయకులు పిట్టల శ్రీకాంత్ రాజా అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సీతారాములు మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ రాజా గ్రామానికి వెళ్లి భౌతిక కాయం వద్ద నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ... సింగరేణి గ్రామంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా మత్స్యశాఖ అధ్యక్షులు గానే కాకుండా.., వంట మాస్టర్ గా కూడా ఎంతోమందికి సుపరిచితులని అన్నారు. సీతారాములు అకాల మృతి తీరని లోటు అని పిట్టల శ్రీకాంత్ రాజా తెలిపారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో సింగరేణి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తురక రాంబాబు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సింగరేణి అధ్యక్షులు తురక సాంబయ్య, కార్యదర్శి చింతల సంపత్ కుమార్, సింగరేణి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, ముదిరాజ్ సంఘం నాయకులు తురక నారాయణ, పెద్దమ్మ సత్యం గారు, తురక రాజు, తురక రవి, తురక మల్లేష్, పెద్దమ్మ మల్లేష్, గిరిపోయిన వెంకన్న, గొడుగు శ్రీనివాస్, గంగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మహిళా కళాశాలలో విద్యావారోత్సవాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో మే 11 నుంచి 17 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యావారోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి తెలిపారు. యోగా, గ్రంథాలయ జ్ఞానోత్సవం వంటి విభిన్న కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రతి నెల రెండు

## వశుక్రవారం షుగర్ బిపి పరీక్షలు

**12 వ కౌన్సిలర్ మాది నేని సునీత వెల్లడి**




వైరా నేటి శుభోదయ::వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో అంగన్వాడి కేంద్రం నందు ప్రతినెల రెండో శుక్రవారం నిర్వహించే ఉచిత క్యాంపు ను కౌన్సిలర్ మాది నేని సునీత ప్రారంభించారు.మెడికల్ క్యాంపులో బిపి మరియు షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని12 వార్డ్ కౌన్సిలర్ మాదినేనిసునీతతెలిపారు. వార్డుప్రజలుఈఅవకాశాన్నిఉపయోగించుకోవాలని ఆమెసందర్భంగా తెలిపారు. ప్రతి ఆశ వర్కర్ ఈ విషయాన్ని వార్డులో ప్రతి అందరికీ ఇంటింటికి తెలియజేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 12 వార్డులో గవర్నమెంట్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో ఆమె ప్రారంభించి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ రోగులకు సునీత అందించారు ఈకార్యక్రమంలో. గవర్నమెంట్ జూనియర్ డాక్టర్ మరియు ఏఎన్ఎం శ్రీలత హెడ్ నర్స్ రమణ ఆశా వర్కర్ రేణుక తదితరులు పాల్గొన్నారు

# శతాధిక అవ్వ ఆవేదన 'అభయ'మిచ్చిన పొంగులేటి

**– 72 గంటల్లోనే కదిలిన రెవెన్యూ యంత్రాంగం**

**– గోళ్లపాడులో అధికారుల సర్వే**

ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: గడిచిన మంగళవారం మంగళగూడెం వేదికగా జరిగిన 'ప్రజా దర్బార్'లో ఓ పండు ముసలి అవ్వ కంటతడి చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మనసు ద్రవించింది. "నీకు నేనున్నా బామ్మా.. ఇది నీ బిడ్డ ప్రభుత్వం" అంటూ ఆయన ఇచ్చిన భరోసా కేవలం మాటలకే పరిమితం కాలేదు. బుల్లెట్ వేగంతో చేతల్లోకి మారింది. ఆ అభయం ఇచ్చిన 72 గంటలు గడవకముందే శుక్రవారం గోళ్లపాడులో రెవెన్యూ అధికారులు వాలిపోయారు.

**- మంత్రి చొరవ, బామ్మకు కొండంత అండ**

గోళ్లపాడుకు చెందిన శతాధిక వృద్ధురాలు వెలుతురు భద్రమ్మ దశాబ్దాలుగా తన భూమి సమస్య పరిష్కారం కాక ఆఫీసుల చుట్టూ తిరుగుతోంది. మంగళవారం జరిగిన ప్రజా దర్బార్‌లో ఆమె తన గోడును మంత్రికి వినిపించుకుంది. భద్రమ్మ దీనస్థితిని గమనించిన మంత్రి పొంగులేటి అక్కడికక్కడే అధికారులను ఆదేశించి "ఈ వయసులో ఆ బామ్మను ఇబ్బంది పెట్టవద్దు, వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారం చూపండి" అని గట్టిగా చెప్పారు. వృద్ధురాలి విన్నపానికి మంత్రి ప్రాధాన్యతనివ్వడం అక్కడి వారందరినీ ఆకట్టుకుంది.

**- మూడు రోజుల్లోనే క్షేత్రస్థాయికి అధికారులు**



మంత్రి ఆదేశించిన 72 గంటల్లోనే రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, సర్వేయర్ సతీష్ రెడ్డి బృందం గోళ్లపాడులోని భద్రమ్మ భూమి వద్దకు చేరుకుని, వివాదంలో ఉన్న భూమిని క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల ప్రకారం ఉండాల్సిన సరిహద్దులను సరిపోల్చారు. ఏళ్ల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉందనే కోణంలో పూర్తి వివరాలు సేకరించారు.

**- మంత్రి మాట, ప్రజల్లో కోటి ఆశలు**

మంత్రి హామీ ఇస్తే అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో ఈ ఘటనతో స్పష్టమైంది. బామ్మ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క 104 ఏళ్ల వయసులో భద్రమ్మ చూపుతున్న పట్టుదల, మరోపక్క సామాన్యుల కోసం మంత్రి చూపుతున్న చొరవ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం విచారణ ప్రక్రియ వేగవంతం కావడంతో, త్వరలోనే తన భూమికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భద్రమ్మ ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

